నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
శనివారం 26 ఆగస్టు 2023

నేడు ప్రజా గర్జన సభ

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించనున్న కాంగ్రెస్

- హాజరుకానున్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే
- చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో సాయంత్రం 4గంటలకు సభ ప్రారంభం
- భారీ జనసమీకరణకు ఏర్పాట్లు
- రాబోయే ఎన్నికల ప్రచారానికి శంఖారావం
- భవిష్యత్ కార్యచరణపై ఉత్కంఠ
- సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నాయకత్వం

తెలంగాణ రాష్ట్ర ప్రజలలో ఆత్మస్థైర్యం నింపాలన్నదే లక్ష్యంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో నేడు రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ప్రజా గర్జన సభ నిర్వహిస్తోంది. స్థానిక కేవీఆర్ గ్రౌండ్‌లో సాయంత్రం 4:30 గంటలకు సభ ప్రారంభంకానుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరుకానున్నారు.

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాబోయే ఎన్నికల దృష్ట్యా వరంగల్ సభలో రైతు డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ, సరూర్‌నగర్‌లో యూత్ డిక్లరేషన్‌ను ప్రియాంక గాంధీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సభలో మల్లిఖార్జున ఖర్గే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటించనున్నారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ తెలంగాణ ప్రజల ఆత్మస్థైర్యాన్ని నింపే విధంగా ఉండనుందని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. ఈ సభ విజయవంతం చేసేందుకు వారం రోజులుగా ఉమ్మడి రంగారెడ్డి కాంగ్రెస్ నాయకత్వం అన్ని మండలాల్లో సన్నాహక సమావేశాలు ఏర్పాట్లు చేసింది. సభ ను విజయవంతం చేసేం దుకు సకల ఏర్పాట్లు చేశారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 14 నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో సుమారు లక్ష 50 వేల మంది కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్టు ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో జనసమీకరణ చేయనున్నట్టు తెలుస్తోంది.



ఎస్సీ, ఎస్టీల అభివృద్ధే లక్ష్యంగా డిక్లరేషన్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల అందరికీ అసైన్డ్ భూములపై హక్కు కల్పించే విధంగా డిక్లరేషన్ ఉండనుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరణ, నిరుదోగ్య దళిత యువతకు భరోసా నిచ్చే విధంగా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఉండనుంది.

– చల్లా నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

ఇప్పటికే అధికార పార్టీ బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఖరారు చేసింది. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ సభలో ఎవరికి వారు తమ సంఖ్య బలం చూపించేందుకు శక్తి మేరకు కృషి చేస్తున్నట్టు సమాచారం. ఈ లెక్కన సభకు పెద్ద సంఖ్యలో జనాలను తరలి వచ్చే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్‌కు ఈ సభ కీలకం కానుంది. ఈ సభ నుంచి ప్రజలకు ఎన్నికల ప్రచారం మొదలైందన్న సంకేతాన్ని పంపే విధంగా సభలో నాయకుల ప్రసంగం ఉండనుందని అందరూ భావిస్తున్నారు. ప్రజా గర్జన సభతో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నుంచి భరోసా ఇవ్వనున్నట్టు ఆ పార్టీ శ్రేణులు తెలిపారు.

తెలంగాణ ప్రజలకు భరోసా నిచ్చేలా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్



సీఎం కేసీఆర్‌తొమ్మిదిన్నర ఏండ్ల కాలంగా మాయమాటలతో ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన తీరును ఎడ్డగడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎస్సీ, ఎస్టీలకు భరోసా నిచ్చే విధంగా డిక్లరేషన్ ఉండనుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదు. దళితుడిని సీఎంను చేయలేదు. భవిష్యత్‌లో కూడా బీఆర్ఎస్ దళితులను మోసం చేసేందుకు కుట్రలు చేస్తోంది. కేసీఆర్ మాయమాటల ఉచ్చులో నుంచి అమాయక ప్రజలను తప్పించే విధంగా ప్రజా గర్జన ఉంటుంది.

– గౌరీ సతీష్, టీపీసీసీ అధికార ప్రతినిధి

ఘనంగా శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు



- ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- జన్మదిన వేడుకలకు భారీగా తరలివచ్చిన జనం

నవతెలంగాణ–శంషాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శంషాబాద్ మాజీ సర్పంచ్ ఆర్ గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు శుక్రవారం శంషాబాద్‌లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. స్నేహితులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు యజమాలతో సత్కరించే బాణాసంచా కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరై గణేష్‌గుప్తాను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ నాయకులు రాజకీయంగా మరింత ఉన్నత స్థితికి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు ప్రముఖ నాయకులు వ్యాపారవేత్త సలవెంద్రీ వేణుమాధవ్ రెడ్డి జన్మదిన వేడుకలు గణేష్ గుప్తతో కలిపి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కె. సుష్మ మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇ.అజయ్, వై.కుమార్, జహంగీర్‌ఖాన్, సునీతాదయానంద్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు కె.చంద్రారెడ్డి, దూడల వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు నీరటి రాజుముదిరాజ్, మంచర్ల మోహన్‌రావు, రామకృష్ణారెడ్డి, పి.శ్రీనివాస్‌గౌడ్, మురళియాదవ్, సందనవెల్లి శ్రీనివాస్, గుండాల విశ్వనాథం, కొనమొల్ల శ్రీనివాస్ జుర్కి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



బాక్స్ డ్రైన్ పనుల పరిశీలన



నవతెలంగాణ–శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్ తారనగర్ నాలా నుంచి మస్జిద్ వరకు రూ.రెండు కోట్ల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రయినేజీ నిర్మాణ పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాక్స్ డ్రయినేజీ పనులు పూర్తి అయితే లింగంపల్లి, తారానగర్, పలు కాలనీలకు ముంపు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారి ఏఈ సునీల్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్‌యాదవ్, కటిక రాంచందర్, గడ్డం రవియాదవ్, పురం విష్ణు వర్ధన్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్‌యాదవ్, అజీమ్, సుభాష్ రాథోడ్, రాజ్‌కుమార్, రమేష్, మహేష్‌చారీ, వడ్డే శ్రీనివాస్, పట్లోల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

కవ్వగూడ రహదారిపై విద్యుత్ స్తంభాల ఏర్పాటు



నవతెలంగాణ–శంషాబాద్

మండల పరిధిలోని కవ్వగూడ గ్రామ ప్రధాన రహదారిలో విద్యుత్ స్తంభాలను శుక్రవారం అధికారులు ఏర్పాటు చేశారు. కొంతకాలంగా శంషాబాద్–కవ్వగూడ రహదారి గోకుల్ ఫంక్షన్ హాల్ సమీపంలో విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగి ప్రమా దకరంగా మారాయి. స్థానిక వార్డు సభ్యులు నీరటి దేవేందర్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు స్తంభాలు ఏర్పాటు చేశారు. దీంతో ఆయన విద్యుత్ ఏఈతో పాటు ఇతర అధికారులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి

- శంషాబాద్ మున్సిపల్ కార్మికులు
- చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ–శంషాబాద్

మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం శంషాబాద్ మున్సిపల్ కార్మికులు చైర్ పర్సన్ కే. సుష్మా మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో 20 ఏండ్లుగా వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు పోషిస్తున్న తమకు కష్టంగా మారిందని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సానుకూల దృక్పథంతో ఆలోచించి కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం సలహాదారు డి.నాగేష్, వై.నర్సింహ, బి.శివ, మోహినుద్దీన్, నరేందర్, రవి, ఈశ్వర్, సాయిరాజ్ రమాదేవి, లత, సుహాసిని, పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ, ఉపాధ్యాయులు మేల్కోండి

- సీపీఎస్ రద్దుకు ప్రభుత్వంపై పోరాటంలోకి రండి
- రాష్ట్ర యూఎస్‌పీఎస్ స్టీరింగ్ కమిటీ పిలుపు



నవతెలంగాణ–వికారాబాద్ ప్రతినిధి

సీపీఎస్ రద్దుకు జరుగుతున్న పోరాటంలో ఉపాధ్యాయులు పాల్గొన్నాలని, వచ్చే నెల 1వ తేదీన జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర యూఎస్‌పీఎస్ స్టీరింగ్ కమిటి పిలుపునిచ్చింది. శుక్రవారం వికారాబాద్‌లోని టీఎస్‌యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూఎస్‌పీ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర నాయకులు, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య, ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యు.పోచయ్య, టీఎస్ ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి.కొండయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎఫ్ఆర్‌డీ చట్టాన్ని, సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు చేర్చాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ అమలు చేసి, ఐఆర్ ప్రకటించాలన్నారు. భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ ఒకటో తేదీని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాబురావు, రత్నం రవీందర్, రాములు, వినోద్, ప్రభాకర్, వెంకటయ్య, తిరుపతి ప్రభాకర్, రామచంద్రయ్య, నిల్యా, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయూజిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్
- నర్కూడ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం

నవతెలంగాణ–శంషాబాద్

మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం శంషాబాద్‌లోని నర్కూడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల సమావేశం సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకోవాల్సిన చర్యల గురించి సమగ్రంగా చర్చించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు మెనూ ప్రకారం బిల్లులు చెల్లించాలన్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కార్మికులపై అశ్రద్ధ చూపి కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడం తగదన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 19 వేలు, గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి సమస్యలను పరిష్కరించాలన్నారు. మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 4న అన్ని మండల కార్యాలయం వద్ద ధర్నా, 13వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా పెద్ద ఎత్తున అందుకున్న కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కమిటీ మండల అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు జయమ్మ, ప్రధాన కార్యదర్శి రాజేష్, సంయుక్త కార్యదర్శి భారతమ్మ, కోశాధికారి సుధాకర్, గౌరవా ధ్యక్షులు నీరటి మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

26, 27 తేదీల్లో ప్రతీ పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

- 18 నిండిన ప్రతీ ఒక్కరిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలి
- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

నవతెలంగాణ–వికారాబాద్ ప్రతినిధి

జిల్లాలో 18 ఏండ్లు నిండిన వారందరిని గుర్తించి వారు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఏఈఆర్‌ఓలు, ఈఆర్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఆగస్టు 26, 27 తేదీల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉండి వచ్చే దరఖాస్తు లను స్వీకరించాలని అన్నారు. రెండు రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఉండి ఓటరు జాబితాను పరిశీలించుకుని ఇంకా ఓటరుగా నమోదు కాని వారిని గుర్తించి ఓటర్ గా నమోదు చేయించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేయాలని ఇప్పటివరకు నమోదు కాని ఓటర్లను గుర్తించి నమోదు చేయించాలన్నారు. 72 ఏండ్ల కంటే ఎక్కువ ఉన్న వారి వివరాలు సేకరించి చనిపోయినట్లయితే వారి వివరాలు కూడా సేకరించాలని సూచించారు. డూప్లికేట్ ఓటర్లు, చనిపోయిన వారి వివరాలు సేకరించుకొని పూర్తి విచారణ చేపట్టిన తర్వాత ఓటర్ జాబితా నుండి తొలగించాలన్నారు. సోమవారం నుంచి అన్ని కళాశాలలను సందర్శించి ఓటరుగా నమోదు కాని వారిని నమోదు చేయించాల న్నారు. సెక్స్ వర్కర్లను, ట్రాన్స్ జెండర్‌లను కూడా గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదన పు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి నిర్వహించారు.

'అవకాశం ఇస్తే పోటీలో ఉంటా'

నవతెలంగాణ–వికారాబాద్ ప్రతినిధి

అధిష్టానం అవకాశం ఇస్తే తాండూర్ నుంచి పోటీలో ఉంటానని కాంగ్రెస్ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి అన్నారు. తాండూర్ టికెట్ కోసం శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపల్‌లో రెండు సార్లు మున్సిపల్ కౌన్సి లర్ గెలుపొందినట్టు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. తమకు అవకాశం ఇస్తే పోటీ చేస్తానని తెలిపారు. తప్పకుండా గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వహీద్, దోమ, శ్రీధర్, కృష్ణ, కౌన్సిలర్లు ప్రభాకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మురళీ, రెడ్యానాయక్, ప్రభాకర్‌రెడ్డి, సురేష్, రామకృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు చాపల శ్రీనివాస్‌ముదిరాజ్, రాజేందర్‌రెడ్డి, వంశీరెడ్డి, విజయ్‌కుమార్, మహేందర్, నరేందర్, తిరుపతిరెడ్డి, అంబారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కల్తీ అల్లం తయారు చేస్తున్న పరిశ్రమపై ఎస్ఓటీ దాడులు

- ఇద్దరు వ్యక్తులు అరెస్టు



నవతెలంగాణ–రాజేంద్రనగర్

ప్రమాదకరమైన కెమికల్‌ను ఉపయోగించి కల్తీ అల్లం పేస్ట్‌ను తయారు చేస్తున్న ఒక పరిశ్రమపై పోలీసులు దాడులు చేశారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దిల్దర్ అలీ జాన్సన్, సోనుకుమార్ ఇద్దరు వ్యక్తులు ఉప్పరపల్లిలో కెమికల్ ఉపయోగించి కల్తీ అల్లం పేస్టును తయారు చేస్తున్నారు. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం శుక్రవారం కంపెనీపై దాడి చేశారు. ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా, ప్రమాదకర కెమికల్స్ కలుపుతూ, శుభ్రత పాటించకుండా అల్లం తయారు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆ కంపెనీకి ఎలాంటి అనుమతులు కూడా లేవు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న నిర్వాహకులు అరెస్టు చేసి రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ దాడుల్లో 3.5 టన్నుల కల్తీ అల్లాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం



- కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకంతో ఎంతో మేలు
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ–రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు తమ బిడ్డలకు పెండ్లి చేయడానికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో 170 లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నాడని అన్నారు. ఇందులో భాగంగానే ఆడబిడ్డలా పెండ్లికి ఆర్థిక సాయం చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి చెక్కులను త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన, ధర్మారెడ్డి, సాయి మాలిక్, వెంకటేష్, రఘు పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రభుత్వం ఆర్థిక చేయూత

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



నవతెలంగాణ–వికారాబాద్ ప్రతినిధి

అంగవైకల్యాం కల్గిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరాగా ఆర్థిక చేయూతనిస్తోందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్‌లో వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు రూ.4వేల పింఛన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఆసరా పింఛన్‌ను పెంచిందన్నారు. ఆ డబ్బులను లబ్దిదారులకు అందజేసినట్టు తెలిపారు. అనంతరం లబ్దిదారులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కమల్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ అనంతరెడ్డి, పులుమద్ది సర్పంచ్ మాధవరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పి.అనంతరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన రవీందర్‌యాదవ్



నవతెలంగాణ–శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ని ఆమె ఛాంబర్‌లో తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ చైర్మన్ రవీందర్‌యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు.

మంత్రి మహేందర్ రెడ్డిని కలిసిన ఎస్పీ కోటిరెడ్డి



నవతెలంగాణ–వికారాబాద్ ప్రతినిధి

రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డిని శుక్రవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబా టులో ఉంటూ, ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేస్తానని చెప్పారు.



కాంగ్రెస్ పరిగి నియోజకవర్గం టికెట్ కేటాయించాలి

డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ దరఖాస్తు

నవతెలంగాణ-పరిగి

గాంధీభవన్‌లో పరిగి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా డీసీసీ ప్రధాన కార్యదర్శి కే హనుమంతు ముదిరాజ్ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



నవతెలంగాణ-తాండూరు

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం కేసీఆర్‌ను శుక్రవారం రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్ కలిశారు. తాండూర్‌లో పని చేసే అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం కేసీఆర్‌ను రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. తాండూరు నియోజకవర్గంలో కొన్నేండ్లుగా సేవా కార్యాక్రమాలు చేపడుతూ.. ప్రజల్లో మమేకం అవుతున్నట్లు సీఎం కేసీఆర్ దృష్టికి శుభప్రద్ పటేల్ తీసుకువచ్చారు. తాండూరు నియోజక వర్గంలో బీసీ, లింగాయత్ జనాభ అధికంగా తాండూర్‌లో ఉన్నందున తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని సీఎంప్రస్తుకు లేఖ అందజేశారు.

నూతన హీరో వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుల్కచర్ల

మండల కేంద్రంలోని మిత్ర ఆటో మొబైల్ హీరో షోరూంలో ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హీరో కంపెనీ మార్కెట్లోకి నూతనంగా రిలీజ్ చేసిన గ్లామర్, వాహనాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..మారుతున్న సమాజంతో పాటు కాలానికి అనుగుణంగా హీరో కంపెనీ నూతన వాహనాలు మార్కెట్లోకి తీసుకువచ్చి వాహన కొనుగోలుదారులను ఆకట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు ఆంజనేయులు, సంతోష్ కుమార్, జెడ్పీటీసీ రాందాస్ నాయక్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేరి రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు రాజు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాంలాల్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య నర్సింలు, యువ నాయకులు వెంకట్, స్థానిక నాయకులు, షోరూం సిబ్బంది రాజేష్, శివ, శ్రీకాంత్, అఖిల్, తిరుపతి, ఇమ్రాన్, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య



నవతెలంగాణ-మర్పల్లి

ఉరి వేసుకొని ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని దామస్తపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దామస్తపూర్ గ్రామానికి చెందిన అంతారం మొగులమ్మ బాల్‌రాజ్‌ల కూతురు నవనీత(24) నర్సుగా పనిచేస్తూ ఉండేదని గురువారం తల్లి మొగులమ్మ పొలం పనులకు వెళ్ళింది. ఇంటి వద్ద ఉన్న నవనీత 1 గంట సమయంలో తల్లికి ఫోన్ చేసి తిన్నావా అని అడిగింది. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లి ఇంట్లోకి వెళ్లి చూడగా నవనీత దూలానికి చీరతో ఉరి వేసుకుని చనిపోయి ఉందని తెలిపారు. తల్లి మొగులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ తెలిపారు

ఆస్తికన్న ఆరోగ్యం మిన్న



- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

ఆస్తి ఉండటం కన్నా ఆరోగ్యంగా ఉండడం మేలు అని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న 'చేవెళ్ల ఆరోగ్య రథం' క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలు కనీసం 6 నెలలకోసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని, పరిగి నియోజవర్గంలో పెద్ద గ్రామాల్లో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి క్యాంప్‌లు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. సర్కారు ఆస్పత్రుల్లో గతంలో మాదిరి కాకుండా ఎంతో శ్రద్ధతో పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సర్పంచ్ కె. రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి వైద్య క్యాంప్‌లు నిర్వహించడానికి సమయం తీసుకొని పరిగి నియోజకవర్గంలోనే అత్యధిక శిబిరాలు నిర్వహించడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక వైద్య సేవలు మెరుగు అయ్యాయని దోమ వైస్ ఎంపీపీ మల్లేశం, రైతు సంఘం కో ఆర్డినేటర్ లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ రాజగోపాల్ చారిలు అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఖాజపాషా, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మచ్చేందర్ రెడ్డి, పంచాయతీ వార్డ్ మెంబెర్స్, పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్



- డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి
- మండలాధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్

నవతెలంగాణ-కుల్కచర్ల

నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మండలా ధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం పీరంపల్లి గ్రామంలో సంధికోర్ పెద్ద వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి తాను అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయ కుల ద్వారా తక్షణసాయంగా రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకు లు సత్యనారాయణ, శ్రీనివాస్, రాములు, వెంకటేష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనతోనే అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం

- కేసీఆర్ పాలన కావాలా ? ప్రజలను పీడించే వాళ్ళు కావాలా?
- కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలు నమ్మొద్దు
- కొడంగల్ ప్రజల ఆశీస్సులతోనే రెండవసారి టికెట్
- ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మంత్రి మహేందర్‌రెడ్డి, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి





నవతెలంగాణ-కొడంగల్

కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖంగా



ఉన్నారని గత ప్రభుత్వాలు ప్రజలను పీడించే వాళ్ళని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మంత్రి మహేందర్ రెడ్డి, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు అన్నారు. ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి మంత్రి పదవి కేటాయించిన తర్వాత కొడంగల్‌కు మొదటిసారి రావడంతో బండల ఎల్లమ్మ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరుకుని ర్యాలీతో స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తాలో గజమాలతో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలను సన్మానించారు. అనంతరం వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. వారు మాట్లాడుతూ కొడంగల్ ప్రజల సహకారంతోనే రెండోసారి సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించారని కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం కర్ణాటకకు దగ్గర్లో ఉండటంతో అభివృద్ధి కోసం రూ.500 కోట్లు మంజూరు చేశారన్నారు. కొడంగల్, కోస్గి మున్సిపల్‌లను ఏర్పాటుచేసి రూ.80 కోట్ల వరకు నిధులిచ్చి అభివృద్ధికి సహకరించారన్నారు. గ్రామాలను, తండాలను 5ఏండ్లలో అభివృద్ధి చేశామన్నారు. కొడంగల్ ప్రజలు రెండోసారీ ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి గతంలో 119 నియోజకవర్గాలకు బీఫామ్ ఇస్తామని చెప్పారు. ఇప్పుడు సర్వే ప్రకారం ఇస్తామనడం ఏమిటన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి రేవంత్ రెడ్డి 10 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయకపోగా ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. కొడంగల్ బీఆర్ఎస్‌కు సైనికుల్లా పనిచేసే నాయకులు, కార్యకర్తలు 30 నుండి 40 వరకు మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మాటలు చెప్పే వారిని కాదు పనిచేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. 3 గంటల కరెంటు కావాలా 24 గంటల కరెంటు ఇచ్చేవాళ్ళు కావాలా ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్నారన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతానని కలగంటున్నాడని అన్నారు. రాష్ట్రాన్ని సాధించేందుకు ఉద్యమం చేసి జైలుకు వెళ్ళామని కాంగ్రెస్ నాయకుడు ఎందుకు జైలుకు వెళ్లారో చెప్పాలన్నారు. కొడంగల్‌కు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నీళ్ల తీసుకువచ్చి ప్రతి ఎకరాకూ నీళ్ల అందించి రైతుల కాళ్ళ కడిగి నీళ్ల నెత్తిమీద చల్లుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దామోదర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి, జడ్పీ టీసీ కోట్ల మహిపాల్, ఎంపీపీ విజయ్ కుమార్, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో నాటిన మొక్కలను రక్షించాలి



- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-కోట్‌పల్లి

హరితహారంలో నాటిన మొక్కలను రక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కరీంపూర్, మోత్కుపల్లి, బార్వాద్, రాంపూర్, తదితర గ్రామాల్లో రెవెన్యూ ప్లాంటేషన్ ఆయన సందర్శించారు. అంతకుముందు వికారాబాద్ నుండి మోత్కుపల్లి డబుల్ రోడ్డు వరకు బీటి రోడ్డు పనులను ప్రారంభించేందుకు పరిశీలించారు. గ్రామాలు ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉండే విధంగా పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని అధికారులకు సూచించారు. పిచ్చి మొక్కలు, పొదలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ గ్రామం శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్‌కు మొదటి ప్రాధాన్యతనిస్తూ రోడ్లకు ఇరువైపులా పెద్ద మొత్తంలో కనీసం 12 ఫీట్ల పొడవుగల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. మండలంలోని కరీంపూర్ గ్రామ రోడ్డుకు ఇరువైపులా ఉన్న అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా చుట్టూ గుంతలు తీసి ఎప్పటికప్పుడు నీరు పోయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ లాల్ సింగ్, మండలం ప్రత్యేక అధికారి రాజేశ్వర్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శిలు తదితరు లు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్
- విద్యావంతుల వేదిక జిల్లా జేఏసీ కన్వీనర్ గాంగ్య నాయక్
- పోరాటానికి అడ్డంకులు సృష్టించడం అప్రజాస్వామికం



నవతెలంగాణ-కుల్కచర్ల

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, విద్యావంతుల వేదిక జిల్లా జేఏసీ కన్వీనర్ గాంగ్య నాయక్ అన్నారు. శుక్రవారం విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా పలువురిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రం విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం అరకొర పోస్టులను మాత్రమే భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకున్న అంశాన్ని నిరసిస్తూ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. విద్యాశాఖలో 13800 పోస్టులు ఖాళీగా ఉన్నాయని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటిస్తే కేవలం 6 వేల పోస్టుల భర్తీకి మాత్రమే నోచుకోవడం అనేది ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా ఉద్యమం చేస్తే కూడా ప్రభుత్వం అణచివేత ధోరణి అవలం బిస్తూ పైశాచికంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక విద్యార్థి సంఘాల నాయకులు ప్రకాష్, రాజేందర్, అనిల్, భాను, విజయ్ తదితరులున్నారు.

బడెంపల్లి తండాను

నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

- గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



నవతెలంగాణ-దోమ

ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాల నుండి దూరంగా ఉన్న బడెంపల్లి తండాను గ్రామపంచాయతీగా చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో బడెంపల్లికి అను సంధానమైన పెద్దతండ, చిన్న తండా, గడ్డమీద తండాలను కలిపి నూతన గ్రామపంచాయతీ చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బడెంపల్లి గ్రామ పంచాయతీ నుండి సుమారు 3 కిలోమీటర్ల దూరం తండాలు ఉన్నాయని వారికి రేషన్ కోసం కావచ్చు లేదా ఎలాంటి సదుపాయాల కోసమైనా గ్రామపంచాయతీ దూరంగా ఉన్నందున ఇబ్బందికరంగా మారింది తండాల జనాభా 500కు పైగా ఉన్నది. 3 తండాలను కలిపి నూతన గ్రామ పంచాయతీగా చేయాలని వినతి పత్రం కోరారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ హరిచంద్ర నాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, తండ వాసూలు పాండు నాయక్, దార్య నాయక్, విస్లావత్ హనుమంతు, కె రమేష్, రాజు, లక్ష్మణ్, మూడవత్ రమేష్ నాయక్, వెంకటయ్య, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాలుగా జిల్లా అభివృద్ధి మాత్రం శూన్యం

- టీ-జేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్



నవతెలంగాణ-దోమ

సమైక్య రాష్ట్రంలో సుమారుగా 10 ఏండ్ల పాటు, తెలంగాణ ఆవిర్భావం తర్వాత నాలుగున్నర ఏండ్ల పాటు మంత్రిగా కొనసాగుతున్న సబితా ఇంద్రా రెడ్డి, రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారి మంత్రివర్గంలో నాలుగున్నరేండ్లు పనిచేసి ఇప్పుడు 4 నెలల కోసం మళ్లీ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మంత్రి మహేందర్ రెడ్డి వల్ల పూర్వ రంగారెడ్డి జిల్లా ప్రజలకు దశబ్దాలుగా ఒరిగిందేమీ లేదనీ టీ-జేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీళ్లు నిధులు నియామకాల కోసం పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో 2008లో చేవెళ్లలో అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని శంకుస్థాపన చేసిన సుమారు రెండున్నర లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాల్సిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు, కాళేశ్వరంగా మారి ఇప్పటివరకు ఒక్క ఎకరాకు కూడా పూర్వ రంగారెడ్డి జిల్లాకు నీరు ఇవ్వలేదన్నారు. స్వరాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏండ్లలో పూర్వ రంగారెడ్డి జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాల్సిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను ఇప్పటి వరకు పూర్వ రంగారెడ్డి జిల్లాలో కనీసం ప్రారంభించలేదన్నారు. ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే పూర్వ రంగారెడ్డి జిల్లాకు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలకు తొమ్మిదిన్నరేళ్లలో తీసుకెళ్లి నిధులలో కనీసం 10 శాతం నిధులను కూడా పూర్వ రంగారెడ్డి జిల్లాకు కేటాయించలేదని కేటా యించినా ఖర్చు చేయలే దని తెలిపారు. తెలంగాణాలో అసంబంధ జిల్లాల విభజన, అసంబద్ధ 317 లాంటి జీవోల వల్ల జిల్లా నిరుద్యోగులకు, ఉద్యోగులకు తీరని అన్యాయం, నష్టం జరిగిందన్నారు. సమైక్య రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలలో అత్యధి కంగా నష్టపోయిన పూర్వ రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇంకా తీవ్ర నష్టానికి, విధ్వంసా నికి, విచ్ఛిన్నానికి, అన్యాయానికి గురై ప్రజల జీవనాన్ని ఛిద్రం చేసిందనడంలో ఎటువంటి సందేహమూ లేదన్నా రు. ఇప్పటికైనా ప్రజలు సమర్థవంతమైన నాయకత్వాన్ని చట్టసభలకు పంపి నూతన రాష్ట్ర, జిల్లా ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం, అభివృద్ధి,హక్కుల కోసం పోరాడాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు.

'మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి'



నవతెలంగాణ-షాద్‌నగర్

పట్టణంలోని మున్సిపల్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలోమున్సిపల్ కార్మికులు 40 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులకు 11వ పీఆర్సీ చైర్మన్ సిఫారసు చేసిన వేతనాలు వివిధ కేటగిరీల వారీగా రూ.19000 రూ.22,900 రు.31,000 కనీస వేతనాలను నిర్ణయించి ఇవ్వాలన్నారు. కానీ ఇవ్వడం లేదు కార్మికుడు చనిపోతే దహన మట్టి ఖర్చులకు 50,000 ఇవ్వాలని, కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. మున్సిపల్ కార్మికులకు సకాలంలో 1వ తేదీ నుండి 5వ తేదీల్లో వేతనాలు ఇవ్వాలని తెలిపారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని. ఒకే ప్రదేశంలో కొత్తగా పనిచేస్తున్న కార్మికులకు కొత్త పాత తేడా లేకుండా సమానంగా వేతనం ఇవ్వాలని వివరించారు. కార్మికులు రెండు సంవత్సరాల మూడు నెలల నుండి పని చేస్తు ఉన్నారని చాలీ చాలానంత వేతనం రూ. 10 వేల వేతనంతో జీవనం సాగిస్తున్నారని, నిత్యవసర ధరలు విపరీతంగా పెరగడంతో ఇల్లు గడవడం లేదని అన్నారు. కార్మికులకు ఐడి కార్డులు ఇవ్వాలి. మేడే సందర్భంగా మున్సిపల్ కార్మికులకు వెయ్యి రూపాయలు ప్రభుత్వం పెంచింది కానీ అందరికీ ఇవ్వడం లేదు వెంటనే ప్రభుత్వం కార్మికుల వెయ్యి రూపాయలు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికులకు వెంటనే వేతనాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు, కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వాలి

- మున్సిపల్ కౌన్సిలర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత
- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకుల ధర్నా



నవతెలంగాణ-తాండూరు

పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయాలని తాండూర్ మున్సిపల్ కౌన్సి లర్ బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహూ శ్రీలత అన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట శుక్రవారం బీజేపీ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాహూ శ్రీలత మాట్లాడుతూ..డబుల్ బెడ్రూంలు కానీ, కళ్యాణ లక్ష్మి చెక్కులు, బీసీ సామాజిక వర్గంలోని ప్రతి ఒక్కరికీ కూడా బీసీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, అంతారం లలిత, హారతి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పబ్లిక్ హెల్త్‌లో మాస్టర్ డిగ్రీ కోర్సుకు ఈనెల 29 వరకు దరఖాస్తు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ హైదరాబాద్, శ్రీ కాళోజీ నారాయణ వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం అనుబంధంగా రెండు సంవత్సరాల పబ్లిక్ హెల్త్‌లో మాస్టర్ డిగ్రీ కోర్సులకు దరఖాస్తులను ఈనెల 29వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు ఇన్స్టిట్యూట్ సలహాదారులు డాక్టర్ జయరాం శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. దరఖాస్తులు చేయాల్సిన వారు 29వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు చేయాలని సూచించారు. ఇన్స్టిట్యూట్ పౌర సంబంధాల అధికారి టీవీ శివ నాగేశ్వరరావు, ఫోన్ నెంబర్లకు 95505066266, 833196933 సంప్రదించొచ్చని తెలిపారు.

మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమాల్లో భాగంగా శనివారం 5 లక్షల 30 వేల మొక్కలు నాటే కార్యక్రమం పక్కా ప్రణాళికతో పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో మొక్కలు నాటాలన్నారు. అందుకు సంబంధించిన గుంతలు తీయించాలన్నారు. నీటి ట్యాంకర్లతో సిద్ధంగా ఉండాలన్నారు. మొక్కలు నాటేందుకు కావాల్సిన ఎరువులు, సుతిలి, ట్రీ గార్డులు, కర్రలు తదితర ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌కు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయతీలలో పల్లె ప్రకృతి వనాలు, శ్మశావాటికలు, నర్సరీలు, డంపింగ్ యార్డులు, పారిశుధ్యం పనులన్నింటినీ పద్ధతి ప్రకారంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ కార్యదర్శులు, ఎంపీఓలు ఈ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, డీఆర్‌డీఓ కృష్ణన్, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఓలు, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి రూ.25వేలు విరాళం



నవతెలంగాణ-చేవెళ్ల

దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి తనవంతు సహకారంగా రూ. 25వేలు కుటుంబ సభ్యులతో కలిసి పూజారి శ్రీకాంత్ చార్యులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రతిష్ట ఉందన్నారు. ఈ ఆలయాభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు.

వికలాంగుల జీవితాల్లో వెలుగులు

- మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ కళ్లమ్మజంగయ్య



నవతెలంగాణ-ఆదిభట్ల

వికలాంగులకు పింఛన్లు మరో వెయ్యి రూపాయలు పెంచి, వారి జీవితాల్లో వెలుగు నింపారనిమున్సిపాల్టీ వైస్ చైర్‌పర్సన్ కోరే కళ్లమ్మ జంగయ్య అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఆదిభట్ల గ్రామంలో వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.3016లకు గాను అదనంగా పెంచిన మరో రూ. వెయ్యితో కలిపి , 44 మందికి రూ.4016 చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువకులు, వికలాంగులు, రైతులు, తదితరులున్నారు.

గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇవ్వాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య



నవతెలంగాణ-యాచారం

గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్దిదారుడికి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారిని అధికారులు నిష్పక్షపాతంగా గుర్తించాలన్నారు. ఈ పథకం వర్తింపజేసే ముందు రాజకీయ నాయకుల జోక్యాన్ని అరి కట్టాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలు, మూడు మున్సిపాలిటీలు ఉన్నాయని, ఈ పరిధిలో 3000 మందికి ఇస్తామని ప్రభు త్వం గతంలో ప్రకటన చేసిందని గుర్తు చేశారు. ఒక యాచారం మండలం లోని రెండువేల పై చిలుకుగా గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకు న్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో తొమ్మిది వేలకు పైగా గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. ఇప్పటికీ చాలామందికి రేషన్ కార్డులు లేవని, వారు వీటి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద నిజమైన లబ్దిదారులను గుర్తించి, వారికి వర్తింపజేసే విధంగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలు తెలంగాణ దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్లలో నిర్వహించిన బీసీబంధు పథకం ద్వారా షాబాద్ మండలానికి 58 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలించిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, సర్పంచులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

మంత్రి పట్నం మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-యాచారం

ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి శుక్రవారం క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డితో పాటు, పార్టీ మండలాధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్, నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాజునాయక్ కలిసి మంత్రి మహేందర్ రెడ్డికి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహకరించాలని తెలిపారు. మళ్లీ ఇబ్రహీంపట్నం గడ్డమీద గులాబీ జెండాను ఎగరవేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇప్పటికే నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధిని సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇటుకల ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇటుకల ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేరు ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్ చీదేడ్ గ్రామ నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక రంగాల్లో అభివృద్ధి చేసినట్టు చెప్పారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ప్రత్యేక చొరవ తీసుకున్నట్టు వివరించారు. రానున్న రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేయడం కోసం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి అధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేరు ప్రకటించినందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షులు శెట్టి మల్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ బోద్రమోనీ శంకరయ్య బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు పంతం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీల చట్టబద్ధత కోసమే 'ప్రజాగర్జన సభ'

- నేటి సభను విజయవంతం చేయండి
- పదేండ్ల పాలనలో రూ.5 లక్షల కోట్ల అప్పు
- లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును పూర్తి చేయకుంటే ఓట్లు అడగనన్న కేసీఆర్
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క




సమావేశంలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క, తదితర నాయకులు

నవతెలంగాణ-చేవెళ్ల

ఎస్సీ, ఎస్టీలకు చట్టబద్ధత కల్పించడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జన చేపడుతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం చేవెళ్లలో నిర్వహించనున్న ప్రజా గర్జన సభ ఏర్పాట్లను పరిశీలించి, పార్టీ కార్యకర్తలతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజల జీవన స్థితి గతులు మెరుగుపడతాయనీ, పోరాడి సాధిం చుకున్న ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉండటానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్టు తెలిపారు. వెనుకబడిన చేవెళ్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి, లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి, మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రూ.38వేల కోట్లతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును డిజైన్ చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్, పరిగి, చేవెళ్ల తదితర నియోజకవర్గంలోని లక్షల ఎకరాలకు సాగునీరం దించాలన్న బృహత్తర ప్రణాళికను తయారు చేసి, ప్రాణహిత ప్రాజెక్టుకు కేటాయించిన రూ.38 వేల కోట్లతో రూ.పదివేల కోట్లు ఖర్చు చేసి పనులను ముమ్మరంగా చేయగా, ప్రత్యేక తెలంగాణ తెచ్చుకున్న తర్వాత మిగిలిన రూ.28 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉంటే లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి ఉండేదన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్లు వచ్చే అవకాశం ఉన్నటువంటి ఈ ప్రాజెక్టు పూర్తైతే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని, ఆ ప్రాజెక్టుకు అంబేద్కర్ పేరు ఉండొద్దన్న దురాలోచనతో కాళేశ్వరం పేరు పెట్టి డిజైన్ చేశారని వెల్లడించారు. సీఎం కేసీఆర్ ప్రాణహిత నుంచి కాకుండా రంగారెడ్డి జిల్లాకు కృష్ణానది నుంచి నీళ్లు తీసుకు వస్తానని మాయ మాటలు చెప్పి పదేండ్లు గడుస్తున్నా, చుక్కనీరు తీసుకురాలేదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో అంతర్భాగమైన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును పూర్తి చేయకుంటే ఓట్లు అడగనని చెప్పిన కేసీఆర్ ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. ఈ ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్ల కోసం లక్షల కోట్లు బడ్జెట్ నిధులు ఖర్చు పెట్టిందనీ, పైగా రూ.5 లక్షల కోట్లు అప్పు కూడా చేసిందన్నారు. అయినా కృష్ణా, గోదావరి నదుల నుంచి అదనంగా చుక్క నీరు తీసుకురాలేదని ఎద్దేవ చేశారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు రాలేదు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ పాలనల్లో నిధులన్నీ అయిపోయి, రూ.5 లక్షల కోట్ల అప్పు ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పట్ల, ఇక్కడి ప్రజల పట్ల బాధ్యత ఉన్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కేసీఆర్‌ను నిలదీయాలన్నారు. చందనవెల్లిలో 18 వందల ఎకరాలు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 8 వేల ఎకరాలు ప్రభుత్వం పేదల నుంచి బలవంతంగా గుంజుకుందని ధ్వజమెత్తారు. చేవెళ్లలో నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, మాజీ మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం ప్రసాద్, బలరాం నాయక్, టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, అసెంబ్లీ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, చేవెళ్ల నియోకవర్గ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, భీమ్ భారత్, సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, యువజన అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం

- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-చేవెళ్ల

ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో చేవెళ్లలో నిర్వహించిన బీసీ ఎంబీసీ కులాల చేతివృత్తుల లబ్దిదారులకు, మంత్రులు పట్నం మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్యే కాలే యాదయ్య తదితరులతో కలిసి బీసీబంధు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం అందరి ప్రభుత్వమని అన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమం కోరే పార్టీగా బీఆర్ఎస్ ముందుకు సాగుతోం దన్నారు. సీఎం కేసీఆర్ ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ దేశానికి మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలిపారు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తొలి విడత ప్రతిగా రంగారెడ్డి జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి 300 చొప్పున రంగారెడ్డి జిల్లాలో 2100 మంది లబ్దిదారులకు రూ.21 కోట్లతో పథకం వర్తిస్తుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో 300 మంది లబ్దిదారులకు రూ.3 కోట్లు అందిస్తున్నట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షే పథకాలు నిరంతర ప్రక్రియగా సాగుతాయని, ఎవరు కూడా రాలేదని అసంతృప్తికి గురికావద్దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి, కాలే శ్రీ కాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు మిట్ట రంగారెడ్డి, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, మాజీ సర్పంచ్ జంగారెడ్డి, ఎంపీటీసీలు సత్య నారాయణ చారి, నరేందర్ చారి, మండల యూత్ అధ్యక్షులు తోట శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహులు, ఎంపీడీఓలు హిమబిందు, అను రాధ, సంధ్యారాణి, వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

పీడిత వర్గాల్లో చైతన్యం నింపిన మహనీయుడు గద్దర్





- డాక్టర్ వెన్నెల, ప్రొఫెసర్ కాశీం, కవి గాయకుడు జయరాజ్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

దళిత బహుజన పీడిత వర్గాల్లో చైతన్యం నింపిన మహనీయుడు గద్దర్ అని డాక్టర్ వెన్నెల, ప్రొఫెసర్ కాశీం, కవి గాయకుడు జయరాజ్ అన్నారు. గద్దర్ సంస్మరణ సభ శంకర్పల్లి మండల మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మోయిన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై, మాట్లాడుతూ అఖిల భారత సంస్కృతిక విప్లవ కారుడు గద్దర్ దళిత బహుజన పీడత వర్గాల్లో చైతన్యం నింపారని కొనియాడారు. భూమికోసం, భుక్తి కోసం, బానిస బతుకుల విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడని గుర్తు చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించి తన జానపద గీతాలతో ప్రజలను చైతన్యపర్చడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. సేవ్ డెమోక్రసీ సేవ్ కాన్స్టిట్యూషన్ సేవ్ ఇండియా నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకటరెడ్డి, యాదగిరి, జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ శంకర్, సీనియర్ ఉపాధ్యక్షులు, బాలకిషన్ బాలయ్య, మల్లెపూల శంకరయ్య ఉపాధ్యాయులు రాములు, మర్పపల్లీ అశోక్, పెంటయ్య,మల్లేష్, ఆశీర్వాదం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంకటయ్య, సభ్యులు ఎర్రోళ్ల రామచందర్, పెంటయ్య, నగేష్, లక్ష్మణ్, రమేష్, శ్రీనివాస్, ఆనంద్ నర్సింలు, రాజకీయ నాయకులు గోపాల్ రెడ్డి, పాపారావు, గోపాల్ యాదగిరి, గద్దర్ అన్న అభిమానులు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మహేశ్వరం

బీఆర్ఎస్‌ను ప్రజలలోకి తీసుకెళ్లాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ మంచి పాండు యాదవ్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండలంలోని 610 మంది రైతులకు రూ. 2 కోట్ల 50 లక్షల 86 వేల 792 రుణ మాఫీ చేయడంపై మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా అని అన్నారు. రైతులను రాజులను చేయడానికి సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన రైతు భాందవుడిగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోతున్నారని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందుతున్నాయని అన్నారు. గ్రామ స్థాయిలో బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు కడ మోని ప్రభాకర్, పాల్కం బాలయ్య నర్సింహ, రాకెశిరెడ్డి మాణిక్యమ్మగూడ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు

నవతెలంగాణ-ఆదిభట్ల



ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి గ్రామంలోని శ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో వరలక్ష్మి వ్రతం పూజలు, నోములు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ శుక్రవారం ఈ ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి, పూజలు చేస్తారు. అనంతరం కీలు కత్తి యాదయ్యగౌడ్, భాగ్యమ్మ వారి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో ఆలయంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. గుడి చైర్మన్ నర్సింహాగౌడ్, మాజీ చైర్మన్ బక్కయ్య, పాల్గొన్నారు.

ఓట్ల కోసమే ప్రభుత్వ శిలాఫలకాలు

- 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి
- ఆస్పత్రి పునర్నిర్మాణానికి రూ.18 కోట్లు కేటాయించాలి
- తూతూ మంత్రంగా మంత్రి పర్యటన
- కాంగ్రెస్ జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండ రెడ్డి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన



మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి కోదండరెడ్డి

నవతెలంగాణ-యాచారం

ఓట్లను దండుకోవడానికే రాష్ట్ర ప్రభుత్వం శిలాఫలకాలను ప్రారంభిస్తుందని కాంగ్రెస్ జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో శిధిలావస్థకు చేరుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 60 ఏండ్లుగా ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వనరులు, వసతులతో కూడిన ఆస్పత్రి పునర్‌నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆస్పత్రి చుట్టూ దాదాపు 200 నుంచి 3 వందల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్టు గుర్తుచేశారు. హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ వరకు రోడ్డు మీద ఉన్న ఆస్పత్రి ఇదేనని, ఈ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేయడంలో ప్రభు త్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆగ్ర హించారు. తూతూ మంత్రంగా మంత్రి హరీశ్‌రావు పర్యటించారనీ, ప్రభుత్వం కేటాయించిన రూ. కోటి 50 లక్షలు ఆస్పత్రి పునర్నిర్మాణానికి ఏమాత్రం సరిపోవని అన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం తీసుకున్నా, ప్రజలందరూ సాయ సహకారాలు అందిస్తున్నారనీ, కానీ ఆ ప్రజలకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుందన్నారు. కమ్యూనిటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం పూర్తిగా శిధిలావస్థలో ఉందన్నారు. మంత్రి హరీశ్‌రావు పర్యటన ఇక్కడి ప్రజలను పూర్తిగా అసంతృప్తికి గురిచేసిందన్నారు. ఆయన పర్యటన శిలాఫలకానికే పరిమితమైందని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిరు ద్యోగులు, రైతులు, పేద ప్రజలు మోసపోయారని తెలిపారు. ఈ ఆస్పత్రి పునర్‌నిర్మాణానికి రూ.18 కోట్లు కేటాయించి, 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించకుంటే త్వరలోనే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కార్యదర్శి దండెం రామ్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దేంది రాంరెడ్డి, నాయకులు కొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల భాస్కర్, శ్రీధర్ రెడ్డి, హథిరాం, నర్సింగ్, రాహుల్, రాంబాబు, తాండ్ర నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

- శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్ కుమార్



అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

మున్సిపల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్ కుమార్ అన్నారు. చేవెళ్ల పార్లమెంటు సభ్యులు డాక్టర్ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్యల సహకారంతో శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో రామంతపురంలో రూ.11 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లడుతూ మున్సిపల్‌లో మౌలిక సదుపాయల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చెర్మన్ బి.వెంకటరాంరెడ్డి, కౌన్సిలర్లు అశోక్, కో-ఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ పాపారావు నాయకులు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీసీల బాంధవుడు సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీసీ వర్గాలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలంలోని 59 మంది లబ్దిదారులకు బీసీ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు గోపాల్, చైర్మన్ పాపారావు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కొంకాని విజయ్ కుమార్



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని బండలేమూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం మం డల ఉపాధ్యక్షులు కొంకాని విజయ్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చిలుక మధు సూదన్ రెడ్డి, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేష్‌గౌడ్, నాయ కులు మంకాల దాసు, బండ లేమూర్ సర్పంచ్ పాతులోత్ మంగశ్రీనివాస్, వార్డు సభ్యులు ఆర్.జనార్ధన్, నాయకులు చిల్లాపురం మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు హనుమంతు విక్రమ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్ గౌడ్ శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్ కలిసి, పట్నం మహేందర్ రెడ్డికి భూగర్భ వనరుల శాఖ మంత్రి పదవీ రావడం పట్ల ఆయనను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి పూలబోకే అందించ్చి, శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-శంకర్‌పల్లి

అంత్యక్రియలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-షాద్ నగర్

షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండలంలోని చిన్న ఎల్కిచెర్ల గ్రామానికి చెందిన కుమ్మరి యాదమ్మ మృతిచెందడంతో కుమ్మరి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నదికూడ శ్రీశైలం ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు కుమ్మరి అంజయ్య, కుమ్మరి సాయిలు, సత్తయ్య, కృష్ణయ్య ట్రైలర్ శ్రీను, బాలయ్య, కుమ్మరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ స్వగృహంలో ఘనంగా వరలక్ష్మి మహోత్సవం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలో జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎంపీపీ నిర్మల తిరుమణి శ్రీశైలం గౌడ్ శుక్రవారం హైదరాబాద్, బడంగ్పేట్‌లో తమ నివాసంలో వరలక్ష్మి మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, మండలంతో పాటు నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అరచేతిలో ఆర్టీసీ

అందుబాటులోకి గమ్యం యాప్



TSRTC
Gamyam
Track-Ride-Arrive



బస్సు ఏడుందో తెలియదు. డ్రైవర్, కండెక్టర్లకు ఫోన్లు చేస్తేనే సమాచారం. ఆర్టీసీ ఉద్యోగులు డ్యూటిలో ఉన్నప్పుడు ఫోన్లు లిఫ్ట్ చేయొద్దన్న నిబంధనలు ఉండటంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు అటువంటి సమస్యలకు అన్నింటికి అధికారులు చెక్ పెట్టారు. ఇప్పుడు బస్సు మనకు ఎన్ని కిలోమీటర్ల దూరంలో ఉందో ఇట్టే తెలుసుకోవచ్చు. ఆర్టీసీని ప్రయాణికుడి అరచేతిలోకి తెచ్చింది. ప్రస్తుతం ఎన్ని నిమిషాల్లో బస్సు వస్తుందో తెలుసుకోవచ్చు. ఆ సమాచారం ఇచ్చేదే గమ్యం యాప్.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

- యాప్ ద్వారా బస్సు వివరాలు కనుక్కునే అవకాశం
- ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టిన ఆర్టీసీ
- మహిళల కోసం 'ఫ్లాగ్ ఎ బస్'..
- విస్తృత ప్రచారం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు
- ఇబ్రహీంపట్నం బస్టాండ్‌లో గమ్యం యాప్ పోస్టర్ ఆవిష్కరణలు

ప్రస్తుతం రైళ్ల సమాచారం తెలుసుకునేందుకు ఒక యాప్ అందుబాటులో ఉంది. కానీ ఆర్టీసీ బస్సుల సమాచారం తెలుసుకునేందుకు ఎటువంటి సౌకర్యం ఇప్పటి వరకు లేదు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ సైతం 'గమ్యం' పేరుతో ఒక యాప్‌ను రూపొందించింది. మొదటగా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అమలు చేస్తోంది. త్వరలో సిటీ బస్సుల్లో కూడా అమలు చేస్తామని అధికారులు చెబుతున్నారు. నిత్యం బస్సుల్లో ప్రయాణించేవారికి ఇది మంచి అవకాశం. ఇప్పటికే బస్టాండ్లు, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ఈ యాప్‌ను ఆవిష్కరించారు.

ప్రయాణీకులకు మరింతగా దగ్గరయ్యేందుకు ఆర్టీసీ సంస్థ నూతన పంథాను ఎంచుకుంటోంది. ప్రయివేటు వాహనాల పోటీని తట్టుకునేందుకు వ్యూహాత్మక ప్రక్రియ చేపడుతోంది. ఇప్పటికే పలు రకాల పాస్‌లు అందజేస్తున్న ఆర్టీసీ దూర ప్రాంత ప్రయాణీకులను ఆకట్టుకునేందుకు చర్యలు చేపడుతోంది. రైళ్ల రాకపోకలు, ప్రస్తుతం ఏ రైలు ఎక్కడుందో తెలుసుకునేందుకు వెరీజ్ మై ట్రెయిన్ యాప్ ఇప్పటికే అందుబాటులో ఉంది. అదే తరహాలో ఆర్టీసీ సైతం ముందడుగు వేసింది. బస్సు ఎక్కడుందో తెలుసుకునేందుకు 'గమ్యం' పేరుతో ట్రాకింగ్ యాప్ ను ప్రవేశపెట్టింది.

ఈ యాప్ ఎలా పని చేస్తుంది...

'గమ్యం' యాప్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ సమాచారం మొత్తం తెలుసుకోవచ్చు. బస్సుల్లో ఏర్పాటు చేసిన జీపీఆర్ఎస్ సిస్టమ్ ద్వారా తాము ఎక్కాల్సిన బస్సు ఎప్పుడు వస్తుందో, ప్రస్తుతం ఎక్కడుందో కూడా తెలుసుకోవచ్చు. దాని కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ సిస్టమ్ ద్వారా 'గమ్యం' యాప్‌లో ఆర్టీసీ బస్సు ప్రయాణీకుల వద్దకు రావడానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకోవచ్చని ఆర్టీసీ అధికారులు అంటున్నారు. ఈ యాప్‌లో బస్సు డ్రైవర్, కండక్టరు వివరాలు సైతం కనిపిస్తాయి. ఇబ్రహీంపట్నం డిపో పరిధిలో గ్రామీణ బస్సులు, సిటీ సర్వీసులు ఇతర ఇతర జిల్లాల నుంచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మీదుగా హైదరాబాద్ జేబీఎస్, ఎంజీబీఎస్ వచ్చే డిలాక్స్, ఎక్స్‌ప్రెస్, డిస్ట్రిక్ట్ బస్సుల వివరాలు కూడా తెలుసుకోవచ్చు. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న మెట్రో బస్సులకు ఈ యాప్‌ను ఏర్పాటు చేశారు. మరో పది రోజుల్లో క్రమంగా అన్ని బస్సుల్లో ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నామని డిపో మేనేజర్ అశోక్‌రాజు నవతెలంగాణతో తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు బస్సుల్లో రిజర్వేషన్ చేయించుకున్నట్లయితే రిజర్వేషన్ నంబరు ద్వారా బస్సును ట్రాక్ చేసుకోవచ్చని చెబుతున్నారు.

మహిళల కోసం ఫ్లాగ్ ఎ బస్..

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల భద్రతకు నూతన ఫీచర్‌ను ఈ యాప్‌లో ఏర్పాటు చేశారు. 'ఫ్లాగ్ ఎ బస్' అనే ఫీచర్ ద్వారా రాత్రి సమయాల్లో బస్ స్టాపుల్లేని ప్రాంతాల్లో మహిళలు బస్ దిగాలనుకుంటే ఈ యాప్ ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఈ యాప్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ఫీచర్ ద్వారా మహిళా ప్రయాణీకులు యాప్‌లో వివరాలు నమోదు చేయగానే స్క్రీన్‌పై గ్రీన్ లైటు వెలుగుతుంది. ఈ లైటును బస్సు డ్రైవర్‌కు చూపిస్తే వెంటనే బస్సును ఆపేస్తారు. దీంతో మహిళలు క్షేమంగా, సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

పోలీసులకూ సమాచారం...

గమ్యం యాప్‌లో పొందుపరిచిన 'ఎస్‌వోఎస్' బటన్ ద్వారా పోలీసులకూ సమాచారం అందించవచ్చు. రోడ్డు ప్రమాదాలు, వైద్య సదుపాయం, బ్రేక్ డౌన్ లాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేగాకుండా అత్యవసర పరిస్థితుల్లో టీఎస్ ఆర్టీసీ కాల్ సెంటర్ ను సంప్రదించే సదుపాయం కూడా ఉంది. ఈ యాప్‌ను 100, 108 కు అనుసంధానం చేసినందున డైరెక్ట్‌గా యాప్ నుంచే పోలీసులకు సమాచారం అందించవచ్చు.

ఉపయోగించే విధానం...

మొబైల్‌లో ముందుగా గూగుల్‌ప్లే స్టోర్ ద్వారా 'టీఎస్ఆర్టీసీ గమ్యం' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. దీనిలో ఎలాంటి పర్సనల్ సమాచారం నమోదు చేయాల్సిన అవసరం లేదు. గతంలో డౌన్‌లోడ్ చేసుకున్న వారు యాప్‌ను అప్‌డేట్ చేసుకుంటే సరిపోతుంది. ముందుగా మనం ఎక్కడున్నామో తెలియజేసేందుకు జిల్లాను సెలక్ట్ చేసుకోవాలి. అక్కడ నుంచి ఎక్కడికి వెళ్లాలో ఆ ప్రాంతాన్ని నమోదు చేయాలి. వెంటనే ఆ ప్రాంతంలో ఏయే బస్సులు అందుబాటులో ఉన్నాయో డేటా చూపిస్తుంది. మనకు కావాల్సిన సమయాన్ని చూసుకొని అందుబాటులో ఏ బస్సు ఉందో, ఎక్కడ ఉందో తెలుసుకొని ప్రయాణించవచ్చు.

గమ్యం యాప్ ఎంతో ఉపయోగం



ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్టీసీ గమ్యం యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ ట్రాకింగ్ యాప్ ను ప్రయాణీకులు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. అన్ని బస్సుల వివరాలు ఈ యాప్‌లో పొందవచ్చు. ప్రయాణీకులు తాము ఎక్కబోయే బస్సు ఎక్కడుందో, గమ్య స్థానానికి ఎప్పుడు చేరుతుందో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మహిళల కోసం 'ఫ్లాగ్ ఎ బస్' ఫీచర్ ను కూడా యాప్‌లో ప్రవేశపెట్టింది ప్రభుత్వం. ప్రతి ఒక్కరూ ఆర్టీసీ వివరాలను తెలుసుకోవడం వల్ల ప్రయివేటు వాహనాలను నిరోధించేందుకు, ఆర్టీసీని రక్షించుకునేందుకు ఎంతగానో దోహదం చేస్తుంది.

-అశోక్ రాజు, డిపో మేనేజర్, ఇబ్రహీంపట్నం

టిప్పర్, బైక్ ఢీకొని ఇద్దరు మృతి

నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ మండలం మేడిగడ్డ తాండా గేటు సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆమనగల్ పట్టణంలోని గుర్రంగుట్ట కాలనీకి చెందిన గుగ్గిల చరణ్ భార్య బుజ్జి కుటుంబ కలహాలతో అలిగి శుక్రవారం ఉదయం తన పుట్టింటి ఊరైన అచ్చంపేటకు వెళ్ళిపోయింది. ఈ నేపథ్యంలో చరణ్ (36) వరుసకు తమ్ముడైన శేఖర్ (20)తో కలిసి అచ్చంపేట వెళ్ళడానికి ద్విచక్ర వాహనంపై శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆమనగల్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తుండగా మార్గమధ్యలోని మేడిగడ్డ గ్రామ పరిధిలో ఎదురుగా అతివేగంగా వస్తున్న టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తలతో పాటు ఇతర ప్రాంతంలో తీవ్ర రక్త గాయాలకు గురైన చరణ్, శేఖర్‌లు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. చరణ్‌కు భార్య ముగ్గురు పిల్లలు, శేఖర్‌కు భార్య ఒక చిన పిల్లాడు ఉన్నట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న ఏఎస్ఐ బాల్‌రెడ్డి, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బాల్ రామ్ తెలిపారు.

చేవెళ్ల ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేద్దాం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి



నవతెలంగాణ-కొత్తూరు

చేవెళ్ల ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తరలిరావాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనుల అభ్యున్నతికి చేపట్టబోయే కార్యక్రమాలను డిక్లరేషన్ ద్వారా వెల్లడించనున్నట్టు చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రానున్నాయని రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా సమిష్టి కృషితో సమన్వయంతో కలిసిమెలిసి పార్టీ ఉన్నతికి పాటుపడాలని సూచించారు.

విద్యుద్ఘాతానికి గురై రైతు మృతి

నవతెలంగాణ-తలకొండపల్లి



వ్యవసాయ పొలం వద్ద ఉన్న విద్యుత్ స్టార్టర్ సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి రైతు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని భదునానపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి గ్రామపంచాయతీ బదునాపూర్ గ్రామానికి చెందిన తుప్పరి వెంకటేష్ గౌడ్ (50) అనే రైతు తమ వ్యవసాయం పొలం వద్ద బోరు మోటర్ స్టార్టర్ సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని కోరారు.



విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిం చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల 23వ మహాసభ శుక్రవారం పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ అనునిత్యం పోరాటం చేస్తుందన్నారు. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదంతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఫీజురియింబర్స్‌మెంట్ విడుదల చేయకండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందన్నారు. తక్షణమే రూ.5,117 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్‌లను, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

ఇబ్రహీంపట్నం మండల నూతన అధ్యక్షుడిగా బోడ వంశీ, కార్యదర్శి మద్దెల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా వినయ్, లక్ష్మణ్, కిట్టు, సహాయ కార్యదర్శిగా తరంగ్, వరలక్ష్మితో పాటు 15మందితో కమిటీ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విప్లవ కుమార్, మండల్ నాయకులు, వినోద్, బన్నీ, దినేష్ కార్తీక్, చింటూ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీలకు నూతన భవనాలు నిర్మించాలి '

నవతెలంగాణ-తలకొండపల్లి



అంగన్‌వాడీలకు నూతన భవనాలు నిర్మించాలని ఉప సర్పంచ్ పద్మ అనిల్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చాట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు అంగన్‌వాడీ కేంద్రాలను ఒకే భవనంలో నడుతున్నారని, వెంటనే వేరు వేరు భవనాలు కేటాయించాలని కోరారు. దీంతో పాటు ఇప్పుడు భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అంగన్‌వాడీలకు నూతన భవనాలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ యాదమ్మ, అరుణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల జీవితాల్లో వెలుగులు





- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి

వికలాంగుల జీవితాల్లో వెలుగును నింపిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. వికలాంగులకు పెరిగిన పింఛన్ రూ.4016కు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని భారత్ గార్డెన్స్‌లో వికలాంగులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వృద్ధులకు, ఒంటరి మహిళలకు రూ.200, వికలాంగులకు రూ.500 పింఛన్లు ఇచ్చేవారని తెలిపారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులకు రూ.2016, వికలాంగులకు రూ.3016 పింఛన్లు ఇచ్చినట్లు తెలిపారు. తాజాగా వికలాంగుల పింఛన్‌ను రూ.4016 పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. గత ప్రభుత్వాలు చాలీచాలని పింఛన్లతో ప్రజలను గోసపెట్టాయని చెప్పారు. కానీ కేసీఆర్ వారికి కడుపునిండా పథకాలు ఇచ్చి అండగా నిలబడుతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, ఎంపీడీఓలు, తహసీల్దార్లు ఉన్నారు.




మండల పరిధిలోని మెదక్ పల్లిలో శుక్రవారం బీఆర్ఎస్ దరువుల అశోక్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సత్యం, అంజయ్య, రామాంజమ్మ, దశరథం, జగదీష్ గౌడ్, కృష్ణయ్య, కృష్ణ గౌడ్, చంద్రమౌళి, గోపాల్, తిరుమణి అంజయ్య, కుమార్, రాముడు, లక్ష్మయ్య, వెంకటయ్య, శేఖర్, లాలయ్య, అంజయ్య బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తలకొండపల్లి

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్
- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 40వేల మంది మున్సిపల్ కార్మికులు పని చేస్తున్నారన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ తదితర పద్ధతుల్లో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్సీ చైర్మన్ చేసిన సిఫార్సు ప్రకారం వివిధ కేటగిరీల వారీగా రూ.19000, రూ.22,900, రూ.31వేల కనీస వేతనాలను నిర్ణయించాలని కోరారు. కానీ ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుడు చనిపోతే దహన ఖర్చులకు రూ.50వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని చెప్పారు. మున్సిపల్ కార్మికులకు సకాలంలో 1వ తేదీ నుండి 5వ తేదీల్లో వేతనాలు ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఒకే ప్రదేశంలో కొత్తగా పని చేస్తున్న కార్మికులకు కొత్త పాత తేడా లేకుండా సమానంగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్‌లో కొత్తగా 47 మంది కార్మికులు రెండున్నర సంవత్సరాలుగా పని చేస్తున్నారని తెలిపారు. వారు చాలీ చాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో ఇల్లు గడవడం కష్టంగా ఉందన్నారు. కార్మికులకు ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. మేడే సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రూ.1000 ప్రభుత్వం పెంచిందని, కానీ అందరికి ఇవ్వడం లేదని చెప్పారు. వెంటనే ప్రభుత్వం కార్మికుల రూ.1000 అందజేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికులకు రూ.19000 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ. మున్సిపల్ కార్మికుల అధ్యక్షులు పెద్దగారి లక్మయ్య. కార్యదర్శి బండారి యాదయ్య, కప్పటి రాజు, కొండ్రు రాజు, సాయిక్రిష్ణారెడ్డి, ఎట్టి రవి, బాబురావు, ప్రభాకర్, చెరుకూరి కృష్ణ, రాములు, సుధాకర్, ఇంద్ర, కళమ్మ, పద్మ, సంతోష, ఊర్మిళ, పద్మ సమంత, మంజుల, సంతోష, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పార్టీ కోసం పని చేస్తున్నా

- టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని వేడుకోలు
- పార్టీ నాయకులతో కలిసి గాంధీ భవన్‌లో దరఖాస్తు అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

30 ఏండ్లుగా నిబద్దతతో పార్టీ కోసం పనిచేస్తున్న తనను అధిష్టానం గుర్తించాలని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. క్రమ శిక్షణ కల్గిన సైనికుడిలా చిత్తశుద్ధితో పార్టీ కోసం పనిచేస్తున్న తనను కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ఆయన వేడుకున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకు కేటాయించాలని కోరుతూ టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పలువురు సీనియర్ నాయకులతో గాంధీ భవన్ లో దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ నవతెలంగాణతో మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా పార్టీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న తనను అధిష్టానం తప్పక గుర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు ఓటు హక్కు కల్గిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ అధిష్టానం ఇచ్చే ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తున్నానని అన్నారు. 2006లో మైసిగండి ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నిక, 2012లో ఉమ్మడి ఆమనగల్ సింగిల్ విండో ఛైర్మెన్ గా, 2014లో రెండవసారి ఏకగ్రీవంగా మైసిగండి ఎంపీటీసీగా ఎన్నికకావడంతో



పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2017 నుంచి ఇప్పటివరకు రెండు పర్యాయాలు టీపీసీసీ కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నట్టు ఆయన చెప్పుకొచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో నిబద్దత గల కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజా, రైతు సమస్యలపై, పేదల ఇండ్లకోసం, నీళ్ళు, గ్రామీణ ప్రాంతాల, తాండాల రోడ్లకోసం, నిధులు, నియామకాలకోసం అలుపెరుగని పోరాటాలు చేస్తు కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తాను పడుతున్న కష్టాన్ని పార్టీ అధిష్టానం తప్పక గుర్తిస్తుందని శ్రీనివాస్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ నాయకులు జవాహర్ లాల్ నాయక్, జగన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం

నవతెలంగాణ-కేశంపేట

షాద్ నగర్ పట్టణంలోని వేనేషియా కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం కేశంపేట మండలం బొదునంపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ప్రముఖ కంటి వైద్యురాలు డాక్టర్ స్వాతి రోగులకు చికిత్స నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చు కండ్ల కలకతో జాగ్రత్తగా ఉంటు అవసరమైతే కంటి వైద్యులను సంప్రదించి తగు సలహాలు సూచనలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈవైద్య శిబిరంలో 60 మందికి చికిత్సలు నిర్వహించామన్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి 50 శాతం సబ్సిడీతో ఆస్పత్రిలో చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ ఆర్.సంధ్య, లక్ష్మీనారాయణ, మనిశ్వర్, గ్రామస్తులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



నేడు ఇబ్రహీంపట్నానికి మంత్రి తలసాని రాక

- రూ2కోట్లతో చేపట్టనున్న చేపల మార్కెట్‌కు శంకుస్థాపన
- ఇబ్రహీంపట్నం చెరువులో చేపలు వదలనున్న మంత్రి

నవతెలంగాణ రంగారెడ్డి ప్రతినిధి



రాష్ట్ర పశుసంవర్ధక శాఖామంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేడు ఇబ్రహీంపట్నం రానున్నారు. చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం వద్ద రూ.2కోట్ల వ్యయంతో నిర్మించనున్న చేపల మార్కెట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం పెద్ద చెరువులో చేప పిల్లలను వదలనున్నారు. మత్స్యకారులకు గుర్తింపు కార్డులను అందజేయనున్నారు. అందుకోసం ఏర్పాట్లు చకచక సాగుతున్నాయి. మంత్రి రాకపోసం ఫిషరీష్‌శాఖ జిల్లా అధికారి సుకీర్తి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం జరిగే సభలో మంత్రి మాట్లాడనున్నారు. చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో గత 15 ఏండ్లుగా చేప పిల్లల ఉత్పత్తి నిలిచిపోయింది. ఇక్కడ సుమారు 4.20ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని వాడుకలోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయనుంది.



మహిళా మెడలోంచి పుస్తెలతాడు అపహరణ

నవతెలంగాణ-కొత్తూరు

వ్యవసాయ పొలం వద్ద పనులు చేస్తున్న తన కుమారునికి భోజనం తీసుకొని వెళ్తున్న మహిళా మెడలోంచి గుర్తు తెలియని వ్యక్తి పుస్తెలతాడు అపహరించుకొని వెళ్ళిన ఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. సీఐ శంకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇముల్ నర్వ గ్రామానికి చెందిన గంగ దారి అమృత తమ వ్యవసాయ క్షేత్రం వద్దకు భోజనం తీసుకొని నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి భూములు అమ్మకానికి ఉన్నాయా అంటూ మాటల్లో మభ్యపెట్టి ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడును తెంపుకొని బైక్ పై పారిపోయాడు. సంఘటన స్థలాన్ని డీసీపీ నారాయణరెడ్డి, ఏసీపీ రామచంద్ర రావులు పరిశీలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

నూతన తహసీల్దార్‌గా కె.వి.రంగారెడ్డి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల కేంద్రంలో నూతన తహసీల్దార్‌గా కె.వి రంగారెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం స్థానిక తలకొండపల్లి సర్పంచ్ లలితజ్యోతయ్య, నాయకులు విజయ్ కుమార్,సంపత్ కుమార్, నరసింహ ,రాజిరెడ్డి చంద్రయ్యలు కలిసి తహసీల్దార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పడకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గోవింద్, జంగయ్య, సత్యనారాయణ, జోగు రామచందర్, బురిగాల నరసింహ, చెవిటి విజయ్ కుమార్, కావలి నరేష్ , వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.







ఆ ముగ్గురికేందుకు రావాలి.. మాకేందుకు రాలేదు

- బీసీ బంధుపై ఆందోళన
- రసాభసగా ఉప్పరిగూడ గ్రామసభ
- 29 మంది దరఖాస్తు చేసుకుంటే ముగ్గురికే బీసీ బంధు
- అందరికీ ఇవ్వాలని గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఉప్పరిగూడ గ్రామపంచాయతీ గ్రామసభ రసభసగా మారింది. బీసీబంధుపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ఎందుకు రాలేదో చెప్పాలని నిలదీశారు. ఆ ముగ్గురికే ఎందుకు ఇచ్చారని నిలదీశారు. మాకెందుకు రావొద్దో చెప్పాలని లబ్దిదారులు ఎదురు తిరిగారు. దీంతో గ్రామసభ ఆందోళనకరంగా మారింది. గ్రామ సర్పంచ్ జోక్యం చేసుకుని ఇరు వర్గాలను సముదాయించారు. అందుకు సంబంధించిన వివరాలు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామ పంచాయతీ గ్రామసభ సర్పంచి బూడిద రాంరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే పలువురు గ్రామస్తులు బీసీ లక్ష రూపాయల ఆర్థిక సహాయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి రుషిక నేతను ప్రశ్నించారు. గ్రామంలో ఎంతమంది బీసీలు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారిలో ఎంతమందికి ఇచ్చారని వివరాలను చెప్పాలని సూచించారు. దాంతో పంచాయతీ కార్యదర్శి రుషిక నేత మాట్లాడుతూ గ్రామంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలతో పాటు ఆర్థిక సాయం వచ్చిన వారి పేర్లను చదివారు. మొత్తం గ్రామాల్లో 29 మంది బీసీలు తమకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కావాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్టు వివరించారు. అయితే వీరిలో ఒకరు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో వారి దరఖాస్తులు తిరస్కరించినట్లు చెప్పారు. మిగిలిన 28మందిని అర్హులుగా ప్రకటిస్తూ ప్రభుత్వానికి నివేదించినట్టు చెప్పారు. అయితే వీరిలో ముందుగా ముగ్గురు లబ్దిదారులకు బీసీ బంధు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను ఇటీవల స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారని చెప్పారు. అయితే ఈ విషయంపై గ్రామస్తులు ఆందోళన దిగారు. ఆ ముగ్గురికే ఎందుకిచ్చారని, తమకేందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దాంతో ఒక్కసారిగా గ్రామసభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. బీసీ లక్ష రూపాయల ఆర్థిక సాయం తీసుకున్న లబ్దిదారులు అక్కడే ఉండడంతో మాకెందుకు ఇవ్వద్దో చెప్పాలని ఎదురు తిరిగారు. దాంతో ఇరువర్గాలతో గ్రామసభ రసభసగా మారింది. సుమారు అరగంటసేపు ఇరువర్గాలు తలపడే పరిస్థితి ఏర్పడింది. గ్రామ సర్పంచ్ రాంరెడ్డి జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతిపజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం నిరంత ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడతలో ముగ్గురికి ఇచ్చారని ప్రతినెల ఈ సహాయం అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. ఈ పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించామని కార్యదర్శి చెప్పారు. వీరిలో గతంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందని వారికి మాత్రమే గృహలక్ష్మి వస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మొదలుకొని 58, 59 జీవోలో లబ్ది పొందిన ఉండకూడదని గుర్తు చేశారు. వాటి వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు సందర్భంగా వివరాలను నమోదు చేశామన్నారు. ఆ ప్రామాణికంగా అర్హులకు ఇండ్లు వచ్చే పరిస్థితి ఉందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బూడిద రాంరెడ్డితో పాటు ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రుషికనేత, పలువురు వార్డు సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.



ఓటర్లమే కాదు.. పాలకులం కావాలే

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్
- బీసీ వ్యతిరేకి బీఆర్ఎస్‌పై తిరగబడాలి
- అధికారంలో నుంచి తరిమికొట్టాలి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఎస్సీ, ఎస్టీ, బీసీలు కేవలం ఓటర్లుగానే ఉండకుండా, పాలకులం కావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడదాం, తరిమికొడదాం అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం, నెర్రపల్లి గ్రామాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా ఆయ గడప గడప వెళ్లి ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీల ఓట్లను మరోసారి కొల్లగొట్టేందుకు బీసీస్కీంను ముందుకు తెచ్చారన్నారు. గ్రామానికి ఒకటి, రెండు ఇస్తూ చేతులు దులుపుకుంటోందన్నారు. అవి కూడా అర్హులైన వారికి ఇవ్వకుండా తన అనుయాయులకు ఇస్తున్నాడని విమర్శించారు. నిరుపేదలకు చెందాల్సిన పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తల చేతుల్లోకి వెళు తున్నాయన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనలోనూ బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ఓట్లు మనవి, సీట్లు వాళ్లకా అని ప్రశ్నించారు. ఇంకేన్నాళ్లు మోస పోదామని, ప్రజలు మేలుకొనాలన్నారు. 5శాతంగా ఉన్న అగ్రవర్ణాలకు 41సీట్లు ఇచ్చారన్నారు. ముదిరాజులకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. యాదవులను పక్కన పెట్టిందన్నారు. గౌడలకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు. ఇదేనా సమన్యాయమని ప్రశ్నించారు. కమ్మలు ఐదు శాతం ఉంటే 21 సీట్లు ఎందుకని ప్రశ్నించారు. బీసీ వ్యతిరేక పార్టీలను కాలం చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ, నందు, అబ్దులాపూర్‌మెట్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు మధు గౌడ్, దండుమైలారం నాయకులు కాశీ రెడ్డి, వెంకట్ రావు, బీరప్ప, పి.నగేష్, పి.బిక్షపతి, డి.శశి, ఎన్.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

నవతెలంగాణ-ఆమనగల్



శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా శుక్రవారం ఆమనగల్ పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ వరలక్ష్మీ వ్రతాలు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సత్య సాయి మందిరంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని 50కి పైగా శ్రీ వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ దొంతు శ్రీనివాస్, దొంతు విశ్వనాథం, దొంతు పుల్లయ్య, కృష్ణారెడ్డి, ఎన్ఆర్ ప్రభాకర్, నారాయణ సాగర్, రాము, బ్రహ్మం, రామాచారి, సంజీవ్ కుమార్, పొలిశెట్టి శ్రీనివాస్, శంకర్, అల్లాజి, మల్లేష్, పూల శ్రీను, అప్పం తిరుపతయ్య, సతీష్, ప్రసాద్, లింగం, శ్రీధర్, సంధ్య, సజన, శైలజ, అప్పం అలివేలు, దొంతు కృష్ణవేణి, దొంతు సజన, అశ్విని, అనిత, సింధు, అయ్యగారు భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఐక్యంగా ఉంటే బీఎస్పీ టికెట్ కోసం పోరాడతాను

బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్

నవతెలంగాణ-షాద్‌నగర్



ముదిరాజులంతా ఐక్యంగా ఉంటే బీఎస్పీ టికెట్ కోసం పోరాడుతానని బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ముదిరాజుల సమావేశంలో ప్రశాంత్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. 75 ఏండ్లుగా అగ్రకులాల పార్టీలను నమ్మి మోసపోయామని, 75 ఏండ్ల చరిత్రలో నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక్క ముదిరాజు ఎమ్మెల్యే కూడా కాలేదని అన్నారు. 1952లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసినప్పుడే 27శాతం రిజర్వేషన్ కల్పించారని 340 ఆర్టికల్‌ను రాయడం జరిగిందని వివరించారు. మనల్ని సర్పంచ్ నుంచి జడ్పీటీసీ వరకే పరిమితం చేశారన్నారు. అందరూ కలిసి ఏకతాటిపైకి వస్తే బీఎస్పీ టికెట్ కోసం నేను నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజులంతా ఏకమైతే షాద్‌నగర్ గడ్డపై జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.





ఆమనగల్‌లో ఘనంగా జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అదేవిధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తూ పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం జాతీయ రహదారితో పాటు ఆమనగల్ పట్టణంలోని ప్రధాన వీధులగుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జైపాల్ యాదవ్ గెలుపును ఎవరు అడ్డుకోలేరని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, యువజన విభాగం జిల్లా నాయకులు జంతుక కిరణ్, కొమ్ము ప్రసాద్, శంకర్, పరమేష్, వంకేశ్వరం భీమయ్య, వస్పుల రంజిత్, జంతుక శివ, గుండమల్ల రాములు, అప్సర్, అబ్బు, హనీఫ్, అఫ్రోస్, శ్రీరామ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగాఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి





మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం జూలపల్లి, మెదక్‌పల్లి, చౌదర్‌పల్లి, రాంపూర్, వెంకటాపూర్, తలకొండపల్లి, వెల్జాల్ గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల పక్షపాతి నిరంతరం ప్రజా సేవకే జీవితం అంకితం చేసిన కల్వకుర్తి గడ్డ ముద్దుబిడ్డ గుర్క ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అభిమానులు, బీర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ కోఆప్షన్ నెంబర్ ముజుబుర్ రెహమాన్, మాజీ జడ్పీటీసీ పద్మ నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్ లాల్, మాజీ సర్పంచ్ బాల కిష్టయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, అశోక్ కుమార్, దుడ్డు మల్లేష్ యాదవ్, రాజు, అంజయ్య , హరి మోహన్ రెడ్డి, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, హైమావతి రమేష్, లలిత జ్యోతయ్య, మాజీ సర్పంచ్ శంకర్, యాదయ్య, కూన శ్రీను,నరేందర్ గౌడ్, బందులాల్, ప్రకాశ్, దస్తగిరి, ప్రొదుటూరి రాజు, బుచ్చయ్య, గోవర్ధన్ గౌడ్, మస్క వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

'కాటికాపరుల సంఘం సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-తలకొండపల్లి



కాటికాపరుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు గాదె సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల కాటికాపరుల సభ్యులు సమావేశం జిల్లా అధ్యక్షులు గాదె సత్తయ్య రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి గాదె కుమార్, తలకొండపల్లి మండల అధ్యక్షుడు బ్యాగరి చెన్నయ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా తహసీల్దార్ కార్యాలయంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాటికాపరులకు ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు 50 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి రూ.5000వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా రూ. 25 లక్షలు కల్పించాలని కోరారు. గ్రామాలలో కాటికాపర్లు చనిపోతే తక్షణ దహన సంస్కారాలకు రూ. 25 వేలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో తలకొండపల్లి మండల అధ్యక్షుడు బ్యాగరి చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి బ్యాగరి మల్లేష్, కోశాధికారి బ్యాగరి మాసయ్య, కార్యదర్శులు మహేష్, బ్యాగరి లింగం, సలహాదారులు చిన్నయ్య, బ్యాగరి రామచంద్రయ్య, కమిటీ సభ్యులు బ్యాగరి శ్రీను, బ్యాగరి రాములు, బ్యాగరి రాములమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వంశీ చంద్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తలకొండపల్లి



సీడబ్ల్యూసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక నియమితులైన సందర్భంగా మొదటిసారిగా తెలంగాణ గడ్డపై అడుగుపెడుతున్న వంశీ చంద్‌రెడ్డి, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం పలికి, శాలువాలతో పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డిగ్రీ కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు గౌడ్, మైనార్టీ మండలాధ్యక్షులు ఆరిఫ్, మాజీ ఉపసర్పంచ్ చెన్నకేశవులు, ఎన్ఎస్ యు మండల అధ్యక్షులు రమేష్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలి

మండల పశు వైద్యాధికారి డాక్టర్స్ స్ఫూర్తి

నవతెలంగాణ-కొత్తూరు

పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ స్ఫూర్తి అన్నారు. మండలంలోని తీగాపూర్ గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమం సర్పంచ్ మైసగళ్ళ రమాదేవి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లేనిచో పశువులు మృత్యువాత చెందే ప్రమాదం ఉందన్నారు. ఈ సందర్భంగా సుమారు వంద పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది శ్రీలత, మల్లయ్య, కృష్ణ రవి, రాజు, రైతులు ఎం.రవి, ఎం.శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ పూజలు

నవతెలంగాణ-గండిపేట్



నగర శివారు గ్రామాల్లో వరలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ రేఖాయాదగిరి వరలక్ష్మి పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ ప్రతినిధులు, మహిళలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాలేపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని పాలేపల్లిలో గ్రామ పంచాయతీ భవనం, సీసీరోడ్లు, కల్వర్టుకు ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతుబంధు, దళితబంధు, బీసీబంధు, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. రాష్ట్ర సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యశోద తిరుపతి సాగర్,వైస్ ఎంపీపీ మల్లేశం, పిఎసిఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంతోష, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె.రాజిరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మచ్చేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ లక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా, డీఈ ఉమేష్ కుమార్, ఏఈ మాణికుమార్, ఉప సర్పంచ్ జడల రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు అంజిలయ్య, మాజీ ఉపసర్పంచ్ అంజిలయ్య, నాయకులు కృష్ణరెడ్డి, ఊటుపల్లి అంజిలాయ్య, పురుషోత్తం, చంద్రశేఖర్, ఈడిగి.సతయ్య, చాకలి వెంకటయ్య, సాయిలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మందిపాల్ ఉపసర్పంచ్ పార్టీ మారడం అవాస్తవం



- మండలాధ్యక్షుడు అశోక్ కుమార్

నవతెలంగాణ-చౌడాపూర్

మండలం మందిపాల్ ఉపసర్పంచ్ గురువారం కాంగ్రెస్‌ని వీడీ బీఆర్ఎస్‌లో చేరడం అనేది అవాస్తవమని మండల కాంగ్రెస్ నాయకులు పలువురు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..కాంగ్రెస్ట్ నాయకులకు, కార్యకర్తలకు ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ధైర్యంగా నిలబడి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోనికి తీసుకువస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, సలీం, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు రాము, యాదయ్యా, నిల్యానాయక్, తొంబ, చెన్నయ్య గోపాల్, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గద్దె దింపాలి

- గ్రూపు తగాదాలతో తాండూరుకు తీరని నష్టం
- తాండూరు నియోజకవర్గంలో భారతీయ జెండా ఎగరడం ఖాయం
- బీజేపీ నాయకులు



నవతెలంగాణ-తాండూరు

బీఆర్ఎస్‌ను గద్దెదించే వరకు బీజేపీ కార్యకర్తలు నాయకులు పూర్తిస్థాయిలో పనిచేయాలని బీజేపీ నాయకులు అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణాధ్యక్షులు గొర్రెపల్లి సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రవాస్ యోజనలో భాగంగా ఎంపీటీ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. మోసపూరిత వాగ్దానాలతో 9ఏండ్ల నుండి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే సమయం ఆసన్నమైందన్నారు. గ్రూపు రాజకీయాలతో తాండూర్ ప్రజలు విసిగి పోయారన్నారు. అభివృద్ధి పేరుతో అధికార పార్టీ నాయకుల అరాచకాన్ని సృష్టిస్తున్న తీరుని ప్రజలు గమనిస్తున్నారన్నారు. జాతీయ రహదారి అత్యాధునిక హంగులతోరైల్వే స్టేషన్ అభివద్ధి మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల ఐటీఐ కళాశాల పాత తాండూర్‌కు ఆర్ఓబి మంజూరు అయ్యాయన్నారు. ఉజ్వల యోజన ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు మూడున్నర ఏండ్లుగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితంగా 5 కిలోల బియ్యం కస్తూర్బా పాఠశాలలు 50 శాతం సబ్సిడీతో రైతులకు ట్రాక్టర్లు ఇలా అనేక సంక్షేమ పథకాలతో బీజేపీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే బీఆర్ఎస్ అవినీతిలో ముందుకెళ్తుందని వారు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్రం బళ్ళారి ఎమ్మెల్సీ సతీష్ , జిల్లా అధ్యక్షులు సదానంద రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీ కృష్ణగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు బాలప్ప, శ్రీలత, అంతారం లలిత, జిల్లా కార్యదర్శి భద్రేశ్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శి దోమ కృష్ణ, శ్రీహరి, పట్టణ ఉపాధ్యక్షులు రాజు నరేందర్ దశరథ మోడీ కార్యదర్శిలు ప్రకాష్ సంగమేశ్వర్ శివాజీ ఠాకూర్ బీజేవైఎం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రహ్లాద రావు, మైనార్టీ మోర్చా అధ్యక్షులు జహీర్ అబ్బాస్, బీజేవైఎం నాయకులు కిరణ్ నరేష్, సతీష్, బీజేపీ నాయకులు పాండు పూజారి మోత్కుపల్లి శేఖర్, గాజుల శాంత కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- ఎస్సై మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-తాండూర్ రూరల్

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కరణ్ కోట ఎస్సై మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు మండలం జీనుగుర్తి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ పాఠశాలలో విద్యార్థులకు ఆత్మహత్యలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, షీటీం, బాల్య వివాహాలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి వాహనదారుడూ రోడ్డు భ్రదత నియమాలు పాటిస్తూ సరైన పత్రాలను ఉంచుకొని వాహనాలను నడపాలన్నారు. మహిళల పైన జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీస్‌శాఖ 100.181.టోల్ ఫ్రీ నెంబర్లతో పాటు జిల్లాలో సిటీలో ఏర్పాటు చేసి అవగాహనా కార్యక్రమాలను, మానవ అక్రమ రవాణా 1098పైన, గంజాయి డ్రగ్స్ నిషేధం గురించి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులున్నారు.

మళ్లీ ఎమ్మెల్యేగా ఆనంద్‌దే గెలుపు



- రావులపల్లి తిమ్మాపూర్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని రావులపల్లి, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ శేఖర్ ఎంపీటీసీ రవీందర్, నరేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో 60 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు, తిమ్మాపూర్‌కు చెందిన 25 కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు, ఎమ్మెల్యే ఆనంద్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ ఆనంద్‌దే గెలుపు అని బీఆర్ఎస్‌దే అధికారమన్నారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు 'కల్యాణ లక్ష్మి' కొండంత అండ



- ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



నవతెలంగాణ-ధరూర్

'కళ్యాణ లక్ష్మి' కొండంత అండ అని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని 24మంది లబ్దిదారులకు మంజూరైన బీసీ కులాల చేతివృత్తులకు ఆర్థిక సహాయం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు కొండంత అండ అని అన్నారు. అనంతరం. మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని బొంపల్లిలో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు అధికారి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో 9 మంది మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాధ్యక్షుడిగా కుర్వ.అంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బంక రవి యాదవ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్, బీమయ్య యాదవ్, నర్సిహులు యాదవ్, రాజు యాదవ్, సురేష్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

ఘనంగా వరలక్ష్మి పూజలు



నవతెలంగాణ-పరిగి

శ్రావణ శుక్రవారం కావడంతో పరిగి పట్టణ కేంద్రంలో పరిగి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించారు. పరిగి పట్టణ కేంద్రంలోని బాలాజీ నగర్‌లోని స్వప్న అశోక్ దంపతులు వరలక్ష్మి పూజను ఘనంగా నిర్వహించారు. జ్యోతి, స్వప్న, అనూష, శరణ్య తదితరులున్నారు.



మండలంలోని దార్గులపల్లిలో రోడ్డు పక్కన శుక్రవారం పంచాయతీ కార్యదర్శి చందు గ్రాస్ కటింగ్ చేశారు. **నవతెలంగాణ-మర్పల్లి**



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు రుద్రకుమార్

నవతెలంగాణ-గండిపేట్

మున్సిపల్ కార్మికులను కేసీఆర్ ప్రభుత్వం వేంటనే పర్మినేంట్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు రుద్రకుమార్, మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు హజర్ పాయింట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీతో పాటు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మురికి వాడల్లో వీధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మికులకిచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. లేదంటే వచ్చే నెల 5న ఎమ్మెల్యేల, 11న మంత్రి ఇండ్లను ముట్టిస్తామని హెచ్చరించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం

- కౌన్సిలర్ నాగపూర్ణశ్రీనివాస్

నవతెలంగాణ-గండిపేట్



ప్రజా సమస్యలను వేంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని కౌన్సిలర్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలోని మంచిరేవుల గ్రామంలో రూ. 15 లక్షల నిధులతో అండర్ డ్రయినేజీ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమన్నారు. పార్టీలకతీతంగా మంచిరేవుల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మైలారం శ్రీనివాస్, శ్రీరాములు, శశి, వినయ్‌రెడ్డి, సత్తయ్య చిన్న, రమేష్ దీఫక్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు కొత్త పింఛన్లు అందజేత

- కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్

నవతెలంగాణ-గండిపేట్




కేసీఆర్ ప్రభుత్వం వికలాంగులకు అండగా ఉంటుందని కౌన్సిలర్ డాక్టర్ పత్తి శ్రీకాంత్‌రావ్ అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ 6 వార్డులో 9 మంది వికలాంగులకు కొత్తగా మంజూరైన పింఛన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమంతో పాటు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పేదలందరికి అందించే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మంచిరేవులకు సీఎం కేసీఆర్ రాక

- వజ్రోత్సవాల ముగింపు
- కోటి మొక్కల పెంపకం కార్యక్రమం

మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా

నవతెలంగాణ-గండిపేట్



నేడు మంచిరేవుల గ్రామానికి సీఎం కేసీఆర్ వస్తున్నట్టు గండిపేట్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా అన్నారు. శుక్రవారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిరేవుల గ్రామంలో ప్రతిష్టత్మకంగా చేపట్టిన సీఎం కేసీఆర్ స్వాతంత్ర్య వజ్రోత్సవంతో పాటు కోటి మొక్కల పెంపకం కార్యక్రమానికి శ్రీకారం చేపట్టనున్నట్టు తెలిపారు. సీఎం రాక సందర్భంగా నార్సింగి మున్సిపల్ అధికారులతో పాటు జిల్లా యంత్రాంగం పూర్తిగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎంపీ రంజిత్‌రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, అధికారులు పర్యటించినట్టు తెలిపారు. కార్యక్రమాన్ని విజయంవంతం చేసేందుకు గండిపేట్ మండల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.





మంత్రి పట్నంకు శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-గండిపేట్

మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి శుభాకాంక్షలు నేతలు పెద్ద ఎత్తున్న తరలివెళు న్నారు. శుక్రవారం గండిపేట్ మండలం బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున మంత్రి నివాసానికేళ్లి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా ఆధ్వర్యంలో నార్సింగి, మణికొండ, బండ్లగూడ నాయకులు పెద్ద ఎత్తున వెళ్లి మంత్రిని కలిశారు. జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరినట్టు తెలిపారు. మణికొండ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ఆధ్వర్యంలో నాయకులు వెళ్లి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి, వసంత చౌహాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు . యాదగిరి, గణేష్‌కుమార్, విశ్వనాథ్, శ్రీకాంత్, కుమార్, శివకుమార్, నాయకులు తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ఘనంగా బీపీ మండల్ యాదవ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ యాదవ్ చేసిన కృషి ఎనలేనిదని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బర్ల జగదీష్ యాదవ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ యాదవ్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఎల్లపల్లి శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బర్ల జగదీష్ మాట్లాడుతూ భారత పార్లమెంట్‌లో మండల సిఫారసులోని ఒక సిఫారస్ అయిన 27 ఓబిసి శాతం, రిజర్వేషన్‌ను అప్పటి భారత ప్రధాని విపీ సింగ్ చే ఆమోదింపచేసిన మహానీయుడు బీపీ మండల్ యాదవ్ అని కొనియాడారు. ఆయన చేసిన బీసీ రిజర్వేషన్ల ఆధారంగానే నేడు యావత్ బీసీలు వాటి ఫలాలను అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. బీపీ మండల్ యాదవ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మన అందరి బాధ్యతని తెలియజేశారు. రాబోయే జయంతిలోపు ప్రభుత్వంపై ఒత్తిడి చేసి జయంతిని వర్ధంతిని అధికారికంగా ప్రభుత్వంచే చేయించే విధంగా పోరాటం చేసి సాధించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం కేంద్రంలో బీపీ మండల్ యాదవ్ విగ్రహాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో చింతం బాలరాజు యాదవ్, దండే శ్రీశైలం యాదవ్, డేరంగుల సత్యనారాయణ, ముద్దికొండ అజయ్, రజక, గండికోట జంగయ్య, కానుగుల మహేష్, ప్రజాపతి, గుడ్డేటి శేఖర్ యాదవ్, ఆనంద్ ముదిరాజ్, బర్ల సాయి కుమార్ యాదవ్, లింగం యాదవ్, తెలుజూరి బాలరాజు యాదవ్, శ్రీశైలం యాదవ్, దాయి నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం

- కాంగ్రెస్ పీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి
- కాంగ్రెస్ "ఇబ్రహీంపట్నం" అభ్యర్థిత్వానికి ధరఖాస్తు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ తరఫున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తే, నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాంధీ భవన్‌లో శుక్రవారం పీసీసీ మాజీ అధ్యక్షులు, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో దరఖాస్తు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు తనకు అన్ని అర్హతలున్నాయన్నారు. తనకు అవకాశం కల్పించాలని కోరారు. తన పూర్తి వివరాలను, పార్టీ కోసం చేసిన కృషి, కార్యకర్తలకు, ప్రజలకు చేసిన సేవ కార్యక్రమాలను దరఖాస్తు రూపంలో అందజేసినట్టు తెలిపారు. ఆదిభట్ల మాజీ సర్పంచ్, కప్పాడు ఎంపీటీసీ, ఇబ్రహీంపట్నం ఎంపీపీగా, ఆదిభట్ల కౌన్సిలర్ గా పని చేసినట్టు చెప్పారు. మంచాల జెడ్పీటీసీగా తన భార్య వ్యవహరిస్తోందన్నారు. ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అధిష్టానం తనకు ఈసారి ఎన్నికల్లో నిలిచేందుకు అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాలకుర్ల రవికాంత్ గౌడ్, నియోజకవర్గం ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని బదనాపూర్ గ్రామంలో శుక్రవారం విద్యుధ్ఘాతంతో తుప్పరి వెంకటేష్ గౌడ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గౌడ సంఘం నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చుక్కలాజి గౌడ్, తాలూకా ఉపాధ్యక్షుడు గంగ రవీందర్ గౌడ్ , తలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షులు బత్తుల బాల కుమార్ గౌడ్, ఆమనగల్ మండల అధ్యక్షుడు చుక్క నిరంజన్ గౌడ్, మండల ప్రచార కార్యదర్శి తిరుమని విష్ణు గౌడ్, తాలూకా యువజన ఉపాధ్యక్షులు తిరుమణి రవి గౌడ్ , మండల ఉపాధ్యక్షుడు సురేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్ ,గజ్జె యాదయ్య గౌడ్, గంగ సత్యం గౌడ్, బదనాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగ కృష్ణయ్య గౌడ్, నాయిని గణేష్ గౌడ్ ,లక్ష్మీకాంత్ గౌడ్ ,దేవేందర్ గౌడ్, రాజు గౌడ్ అశోక్ గౌడ్, శ్రీను గౌడ్ గ్రామ గౌడ సంఘం



నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వసంత్ కుమార్ యాదవ్ నియామకం

నవతెలంగాణ- శేరిలింగంపల్లి



తెలంగాణ రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబెర్‌గా యం. వసంత్ కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తేవడం కోసం నిరంతరం కృషి చేస్తానని తనని రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా నియమించిన సందర్భంగా రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు బిజెపి కార్యకర్తలకు అందరకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా శ్రీ హేమదుర్గా మాత ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీఆర్ గ్రూప్ ఆఫ్ సౌజన్యంతో మియాపూర్‌లోని జాతీయ రహదారి పక్కన గల శ్రీ హేమదుర్గా మాత ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బండి రమేష్ లకుమాదేవిలు పాల్గొని విశేష పూజలు, అభిషేకము, కుంకుమార్చన జరిపారు. ప్రాత:కాల ముహూర్తమున మంగళ వాయిద్య సేవా అగ్రోదకం, ధ్వజారోహణం, అఖండ దీపారాధనం, అన్నప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో నాయకులు మొవ్వా సత్యనారాయణ, అధికార భాషా సంఘం చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు మిరియాల రాఘవరావు, ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు మొవ్వా సత్యనారాయణ మద్దతు



నవతెలంగాణ-చందానగర్

తమను రెగ్యూలర్ చేయాలని జీహెచ్ఎంసీ కార్మికులు చందానగర్ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వీరికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొవ్వా సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోయిని మహేష్‌యాదవ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు రఘునాథ్ యాదవ్ మద్దతు



నవతెలంగాణ-చందానగర్

తమ సమస్యల పరిష్కారానికి చందాననగర్ సర్కిల్ వెస్ట్ జోన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసిన పారిశుధ్య కార్మికులకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సీఐటీయూ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

అట్టహాసంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ కడ్తాల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆయన అభిమానులతో కలిసి ర్యాలీగా వెళ్తూ కడ్తాల్ మండల కేంద్రములోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక మహేశ్వర మహా పిరమిడ్ వద్ద ఏర్పాటు చేసిన తన జన్మదిన వేడుకల్లో



ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పిరమిడ్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటికి కంచెలు ఏర్పాటు చేశారు. జన్మదిన వేడుకల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆలరించాయి. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్, జర్పుల దశరథ్ నాయక్, విజితా రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీలు జక్కు అనంత్ రెడ్డి, ఆనంద్, ఎంపీటీసీలు లచ్చిరామ్ నాయక్, బొప్పిడి గోపాల్, ప్రియా రమేష్ నాయక్, మంజుల చంద్రమౌళి, సర్పంచ్లు తులసి రామ్ నాయక్, సులోచన సాయిలు, యాదయ్య, కృష్ణయ్య, భారతమ్మ నర్సింహ, బీఆర్ఎస్ అధ్యక్షులు కంబాల పరమేష్, ఇర్షాద్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిట్ట నారాయణ, జోగు వీరయ్య, నర్సింహ, డైరెక్టర్లు లాయఖ్ అలి, సేవ్యా నాయక్, నాయకులు రాజేందర్ యాదవ్, నరేష్ యాదవ్, జేడీఎస్ రమేష్, అంజి, బిక్యా నాయక్, రాజేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బీజేపీ సీనియర్ నేత చెంది మహేందర్ రెడ్డి



- హర్షం వ్యక్తం చేస్తున్న షాద్‌నగర్ బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-షాద్‌నగర్

షాద్ నగర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు చెంది మహేందర్ రెడ్డి బీజేపీ రాష్ట్ర సెంట్రల్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీజేపీ శ్రేణులు చెంది మహేందర్ రెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహేందర్ రెడ్డి సేవలను గుర్తించి రాష్ట్ర కౌన్సిల్‌లో స్థానం కల్పించడం పట్ల పలువురు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడే వారికి పదవులు వాటంతట అవే నడుస్తూ వస్తాయని అందుకు నిదర్శనం మహేందర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికవడమే అని నియోజకవం బీజేపీ ఇన్‌చార్జీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ వర్ధన్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ లు అన్నారు. పార్టీ పటిష్టత కోసం పనిచేసే ప్రతి ఒక్కరి సేవలు అధిష్టానం గుర్తిస్తుందని వారి సేవలను తగిన ప్రతిఫలం తప్పని సరిగా ఉంటుందని రాబోవు ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ భ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తా.

తనపై విశ్వాసంతో రాష్ట్ర కమిటీ తనకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చోటు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని మహేందర్ రెడ్డి అన్నారు. రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి షాద్ నగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేషేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. నిరంతరం పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ పార్టీ అన్ని విధాల అభివృద్ధి చెందెందుకు తనవంతు సహకారం పూర్తి స్థాయిలో అందిస్తానని మహేందర్ రెడ్డి తెలిపారు. తన నియామకం పట్ల పార్టీ శ్రేణులకు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేతల సన్మానం.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన చెంది మహేందర్ రెడ్డిని మంగళూరు ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ టి విజయ్ కుమార్, జిల్లా నాయకులు దేపల్లి అశోక్ గౌడ్ తదితరులు మహేందర్ రెడ్డిని సన్మానించారు.

ఎమ్మెల్యేకు భూ కబ్జాలు తప్ప ప్రజా సమస్యలు పట్టవు

- బీజేపీ నేత గజ్జల యోగానంద్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

స్థానిక ఎమ్మెల్యేకు భూ కబ్జాలు తప్ప ప్రజా సమస్యలు పట్టవని బీజేపీ నేత గజ్జల యోగానంద్ ఆరోపించారు. వివేకానందనగర్ డివిజన్ రామకృష్ణనగర్, ఆర్‌పీనగర్ కాలనీలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని అన్నారు. ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నా ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే అధిక పన్నులు ఇస్తున్నటువంటి శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి అట్టడుగు స్థాయిలో ఉందని విమర్శించారు. బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్, నాయకులు విద్యా కల్పన, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు ఏకాంత్‌గౌడ్, వెలగా శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీహరి యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గణేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలి

- అన్ని రాజకీయ పార్టీలు 18 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ముదిరాజ్ కులస్తులు రాజకీయాలే కాకుండా అన్నిరంగాల్లో రాణించి, ప్రతి రాజకీయ పార్టీ రాష్ట్రంలో 18 ఎమ్మెల్యే స్థానాలు కేటాయించేలా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ముదిరాజ్ సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన ముదిరాజ్ కులస్తులకు అన్ని రాజకీయ పార్టీలు న్యాయం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 60 స్థానాలను బీసీలకు కేటాయించి అందులో 18 స్థానాలు ముదిరాజులకు కేటాయించిందని గుర్తు చేశారు. చట్టసభల్లో బీసీలతో పాటు ముదిరాజ్ కులస్తులకు అవకాశం కల్పించాలని సూచించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ముదిరాజ్ కులస్తులకు ముదిరాజ్ భవనాన్ని నిర్మాణానికి కాసాని జ్ఞానేశ్వర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. అతి త్వరలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో ముదిరాజ్ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల పైచిలుకు ముదిరాజులు ఉన్నప్పటికీ అధికార పార్టీ ఒక్క ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ కులాస్తులందరూ రాజకీయాలకతీతంగా ఏకమై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌ముదిరాజ్, రాష్ట్ర నాయకులు నర్సింలుముదిరాజు, సావిత్రమ్మముదిరాజు, కౌన్సిలర్ గోపాల్‌ముదిరాజ్, పాండుముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, రాజు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్ష్మణ్ ముదిరాజ్, రామచంద్రయ్య ముదిరాజ్, సత్యానారాయణముదిరాజ్, కడియాల వేణు ముదిరాజు, సత్యంముదిరాజ్, గోపాల్‌ముదిరాజు, మాణిక్యంముదిరాజ్, కరణం రఘు ముదిరాజ్, లాలయ్య ముదిరాజ్, రామస్వామి ముదిరాజ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.





స్పోర్ట్స్ ఎక్స్‌పో ఇండియా 2023ని ప్రారంభించిన సినీ హీరో, మా అధ్యక్షుడు విష్ణు

- ఎక్స్‌పో థ్రిల్లింగ్ క్రీడలు, పురాతన క్రీడలు, పోటీలను ప్రదర్శిస్తుంది



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

హిటెక్స్‌లో స్పోర్ట్స్ ఎక్స్‌పో ఇండియా 2023ని సినీ నటుడు, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంచు విష్ణు ప్రారంభించాడు. ఇందులో థ్రిల్లింగ్ యాక్టివిటీస్, సైకిళ్లపై విన్యాసాలు, మల్లాఖాంబ్ (పురాతన క్రీడ), బాక్స్ క్రికెట్ వంటి ఇతర అంశా లు ఉన్నాయి. మూడు రోజులు ఇది తెరిచి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సినీ నటుడు మంచు విష్ణు మాట్లాడుతూ 'ఈ వారాంతంలో జరగనున్న, మారథాన్ పార్టనర్ టు స్పోర్ట్స్ ఎక్స్‌పో, అయిన ప్రతిపాదిత ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 2023 గురించి ప్రస్తావిస్తూ, రన్నింగ్ అనేది ఒక వ్యసనం. మీరు ప్రారంభించిన తర్వాత, దానిని ఎప్పటికీ విడిచిపెట్టలేరు. వ్యాయామం ఒక వ్యసనం. ఇది జీవితకాల కార్యకలాపం. హైదరాబాద్ మారథాన్ దేశంలోనే రెండవ అతిపెద్ద మారథాన్ అని నేను విన్నాను. చాలాగర్వాంగా ఉంది. మనం ఫిట్‌గా ఉండాలంటే నగరంలో పరుగు సంస్కృతిని పెంపొందించాలి. స్పోర్ట్ ఎక్స్‌పో ఇండియా, ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 2023 వంటి అనేక ఫిట్‌నెస్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నం దుకు.. నేను హైదరాబాదీ అయినందుకు గర్వపడుతున్నాను. రన్నింగ్ అనేది ఉత్తమ ఫిట్‌నెస్ యాక్టివిటీ. ఫిట్‌గా ఉండండి, పూర్తి జీవితాన్ని గడపండి' అని విష్ణు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుత్తి, శ్రీకాంత్, అభిజీత్, హైదరాబాద్ రన్నర్స్ ప్రశాంత్ మోర్పారియా, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆర్థిక స్వావలంబనకే బీసీబంధు

- కుల వృత్తులకు పునరుజ్జీవనం బీసీబంధు
- బీసీబంధు చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-చందానగర్

రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆర్థిక స్వాలంబనకే బీసీబంధు తీసుకొచ్చిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బీసీ బంధు పథకం ద్వారా మంజూరైన మూడు వందల మంది లబ్దిదారులకు రూ.మూడు కోట్ల విలువైన ఆర్థిక సాయం చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తులకు పునరుజ్జీవ నం బీసీబంధు అన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విమల దేవి , అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నీరజ రెడ్డి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేశ్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్‌గౌ డ్, దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులకు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

- టీపీసీసీ జనరల్ సెక్రటరీ జెరపేటి జైపాల్



నవతెలంగాణ-చందానగర్

పారిశుధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ జెరపేటి జైపాల్ డిమాండ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కారిక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, సురేష్, పోచయ్య, రాజేందర్, యువజన నాయకుడు సూర్యరాథోడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కవిరాజ్ తలరి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- బీజేపీ నేత గజ్జల యోగానంద్



నవతెలంగాణ-శరీలింగంపల్లి

జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని బీజేపీ నేత గజ్జల యోగానంద్ డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అబద్ధపు హామీలు ఇచ్చి కార్మికులను మోసం చేశాడని ఆరోపించారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు ఏకాంత్‌గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి అశోక్, మియాపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు రత్నకుమార్, వేణుగోపాల్, బీజెవైఎం అధ్యక్షులు సిద్దు, మహేష్‌యాదవ్, బాలుయాదవ్, కార్మికులు పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతి దేవికి నూతన ఆభరణాలు

నవతెలంగాణ-కల్చరల్

శ్రావణ వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని ముషీరా బాద్ వద్ద నున్న శృంగేరి పీఠ జ్ఞాన సరస్వతి ఆలయానికి శుక్రవారం భక్తులు అసంఖ్యాకంగా దేవి దర్శనానికి వచ్చారు. ఆలయ దర్మాధికారి కళా జనార్ధన మూర్తి పలువురు భక్తుల సహకారంతో రూపొందించిన దేవి కి స్వర్ణ ముఖం, రజిత జడ, రజిత వస్త్రం, ధార పాత్రతో పాటు రెండు వెండి ఏనుగుల ను అర్చకులకు అందజేసి అలంకరింప జేశారు.ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ భక్తులు తమకు తోచిన రీతిలో అలంకారానికి సహకరించారని తెలిపారు శృంగేరి పీఠాధిపతి భారతీ తీర్థ స్వామి, విదుశేఖర భారతిస్వామి ఆశీస్సులు తో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జ్వాల నరసింహేశ్వర్ వైకుంతం, పిరాట్ల కామేశ్వరమ్మ, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



ప్రజాగర్జన సభ ఏర్పాట్లను పరిశీలన

● మాజీ ఎంపీ వి.హనుమంతరావు



నవతెలంగాణ-చేవెళ్ల

దళిత, గిరిజనులకు న్యాయం చేయడం కోసమే కాంగ్రెస్ దళిత ప్రజా గర్జన చేపడుతుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. శుక్రవారం చేవెళ్లలో నిర్వహించనున్న ప్రజాగర్జన సభ ఏర్పాట్లను పరిశీలించి, పార్టీ కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్లలో దళిత ప్రజాగర్జన నిర్వహించడం శుభసూచకమన్నారు. చేవెళ్లలో ఏ కార్యక్రమం చేపట్టినా కాంగ్రెస్‌కు కలిసివస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పేదలకు ఇందిరమ్మ భూములు ఇస్తే పేదల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు తీసుకొని కార్పొరేట్లకు అమ్ముకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణితో ప్రజలు, రైతులు అన్యాయం జరుగుతుందనీ, ధరణిలో భూములు లేని వారికి కూడా భూములు ఉన్నట్టు చూపిస్తుందన్నారు. అబద్ధాలు చెప్పే పార్టీలను నమ్మొద్దని, బిజెపి, బీఆర్ఎస్‌కు ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. ప్రధాని మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు, నల్ల డబ్బు వెలికి తీస్తానని ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైయ్యారని ధ్వజమెత్తారు. మహిళలకు రిజర్వేషన్లు తీసుకొచ్చింది కాంగ్రెస్సేనని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్న పార్టీలకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, అసెంబ్లీ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, చేవెళ్ల నియోకవర్గ సీనియర్ నాయకులు వసంతం, సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, యువజన అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ ఉన్నారు.



భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

నవతెలంగాణ-షాబాద్

శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంలో శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో వరలక్ష్మీవ్రతం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీనివాసాచారి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్త శ్రీలతరెడ్డి, వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి దశరథ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ పాఠశాల కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి, యాదవరెడ్డి, రమేష్, నారాయణ, కృష్ణారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.





గౌడ సంక్షేమ సంఘం కందుకూరు మండల కమిటీ ఎంపిక

నవతెలంగాణ-కందుకూరు

గౌడ సంక్షేమ సంఘం కందుకూరు మండల కమిటీని శుక్రవారం ఎంపిక చేసినట్టు గౌడ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు పీరటీ సిద్దేశ్వరగౌడ్ తెలిపారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా మట్ట మల్లయ్యగౌడ్, ఆనెగౌని అంజయ్యగౌడ్, కళ్లెం సదానంద్‌గౌడ్, బుడ్డోళ్ల నరేందర్‌గౌడ్, తోకల దశరథ్‌గౌడ్, గిలిగిత్తుల దేవేందర్‌గౌడ్, బూర కృష్ణయ్య గౌడ్, అధ్యక్షులుగా సరికొండ వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మాదారం దశరథగౌడ్, నాయిని యాదయ్యగౌడ్, పండల శంకర్‌గౌడ్, పండాల ప్రభాకర్‌గౌడ్, రావుల సత్యనారాయణ గౌడ్, కర్నాటి ప్రభాకర్ గౌడ్, రావుల సత్యనారాయణ గౌడ్, కర్నాటి ప్రభాకర్‌గౌడ్‌లను ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శులుగా ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, ఆనెగౌనే దామోదర్‌గౌడ్‌లను ఎంపిక చేశారు. కార్యదర్శులుగా పంబల్ల సత్యనారాయణగౌడ్, పోతురాజు శ్రీనివాస్ గౌడ్, మాదారం రాకేష్ గౌడ్, మహేందర్ గౌడ్, ఆయిళ్ల రవీందర్ గౌడ్, మదగౌని రవీందర్ గౌడ్‌లను ఎంపిక చేశారు. సంయుక్త కార్యదర్శులుగా నరేష్‌గౌడ్, గడ్డమీది వెంకటేష్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్, శంకరయ్య గౌడ్, అర్జున్ గౌడ్, సరికొండ హరినాథ్‌గౌడ్, బాలరాజుగౌడ్‌లను ఎంపిక చేశారు. కోశాధికారులుగా పల్సర్ వెంకటేష్‌గౌడ్, శివ శంకర్‌గౌడ్‌లను ఎంపిక చేశారు. అధికార ప్రతినిధిగా ఇంద్రకంటి రాకేష్‌గౌడ్, సోషల్ మీడియా ప్రతినిధిగా మత్త శ్రీనివాస్‌గౌడ్‌లను ఎంపిక చేశారు. లీగల్ సెల్‌గా సౌడపు మురళి గౌడ్, ప్రచార కార్యదర్శులుగా ఫీరటీ సిద్దేశ్వరగౌడ్, గడిగ రాములుగౌడ్, మల్లేష్ గౌడ్‌లను ఎంపిక చేశారు. సోషల్ మీడియా కన్వీనర్‌గా పోతురాజుగౌడ్, మహేష్‌గౌడ్, బూడిద సాయి కిరణ్ గౌడ్‌లను ఎంపిక చేశారు. యువజన సంఘం అధ్యక్షులుగా ఫకీర్ శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు నిమ్మల మహేందర్‌గౌడ్, బంటారం శ్రీనివాస్ గౌడ్, తాళ్ల వెంకటేష్‌గౌడ్, రాముగౌడ్, ప్రధాన కార్యదర్శులు ఆలగౌరి నవీన్‌గౌడ్, ఫకీర్ అక్షయ గౌడ్, దేవేందర్‌గౌడ్, కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, ఫీరటీ శేఖర్ గౌడ్, దేవేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్‌లను ఎంపీక చేశారు. సలహాదారులుగా వట్నాల కృష్ణగౌడ్, భూషణ్ గౌడ్, బాబుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంజీవ గౌడ్, పాపయ్య గౌడ్, బాబు గౌడ్‌లను ఎంపిక చేసినట్టు వెల్లడించారు.

ప్రజాప్రతినిధుల జోక్యంతోనే ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

● బండ లేమూర్ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్




నవతెలంగాణ-మంచాల

ప్రజా ప్రతినిధుల జోక్యంతోనే ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని బండ లేమూర్ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని బండలేమూర్ గ్రామంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలులో స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్, ఎంపీటీసీల ప్రమేయం లేకుండా ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యంగా గ్రామానికి ప్రథమ పౌరుడు, ప్రథమ పౌరురాలు సర్పంచ్ కానీ ఆ సర్పంచ్ జోక్యం లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అందరి ప్రజా ప్రతినిధులు జోక్యంతో పథకాలు అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. లేదా పూర్తిగా ప్రభుత్వ అధికారుల జోక్యంతో పథకాలు అమలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్థాయి నుంచి ప్రజా ప్రతినిధులకు జోక్యం ఉండేవిధంగా చూడటం, ఎంపీపీ, సర్పంచ్‌ల స్థాయి ప్రజా ప్రతినిధుల జోక్యం ఉండకపోవడంతోనే సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయని తెలిపారు. దీంతో అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్‌ల జోక్యం ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

అర్హులకే బీసీబంధు ఇవ్వాలి

మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్



నవతెలంగాణ-మంచాల

అర్హులకే బీసీబంధు ఇవ్వాలని మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని బీఆర్ఎస్ కార్యకర్తలకే అందుతున్నాయని అన్నారు. ముఖ్యంగా దళితబంధు, బీసీబంధు పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలు చాలా మంది ఉన్నారని, బీఆర్ఎస్‌లో కూడా నిరుపేదలు ఉన్నారని అన్నారు. కానీ నిరుపేదలకు ఇవ్వకుండా బీఆర్ఎస్‌లో భూములు ఉన్నవారికీ, ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారికి దళితబందు, బీసీ బంధులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి పక్ష పార్టీలకు ఇవ్వడం లేదనీ, కనీసం బీఆర్ఎస్‌లో పార్టీలో ఉన్న నిరుపేదలకు కూడా దళితబంధు, బీసీ బంధు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు దళితబందు,బీసీబంధు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా గృహలక్ష్మి పథకం ద్వారా వచ్చే రూ.3 లక్షలు కూడా అరులకే అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నిరంజన్‌రెడ్డి దరఖాస్తు





నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసేం దుకు తనకు అన్ని రకాలుగా అర్హత ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ప్రకటించాలని కోరుతూ, కాంగ్రెస్ అధిష్టానం, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ.ఏనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీకి చేసిన కృషి, కార్యకర్తలకు, ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు దరఖాస్తు రూపంలో జతపరిచి నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ సమక్షంలో ఎలక్షన్ అధికారి భాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కమలాకర్ మాట్లాడుతూ మర్రి నిరంజన్‌రెడ్డి నిరంతరం ప్రజల కోసం పాటు పడుతున్నారనీ, యువతకు క్రీడల్లో, చదువులో ఎంతో సహకారం అందిస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా వస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అధ్యక్షులు పాలకుర్ల రవికాంత్‌గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖ్యనాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శివగంగా ఆలయంలో వరలక్ష్మి వ్రతం పూజలు



నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరంలో ప్రసిద్ధి గాంచిన శివగంగా ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. రాజరాజేశ్వర స్వామి కల్యాణ మండపంలో సమూహిక వ్రతం, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొడల్ పైల్ వాన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరోళ్ల ప్రియంక రాజేశ్, ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, ఈవో మురళీకృష్ణ, డైరెక్టర్లు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మహేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, పీఏసీఎస్ డైరెక్టర్లు కడమోని ప్రభాకర్, పొల్కం బాలయ్య నాయకులు మునగపాటి నవీన్, దుడ్డు క్రిష్ణయాదవ్, పరమేశ్, జంజయ్ దేశ్ ముఖ్, కృష్ణ, కార్తీక్, వీరిబాబు అర్చకులు వీరేశం, రాజు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

'నేడు చేవెళ్ల కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలి'



నవతెలంగాణ-చేవెళ్ల

నేడు చేవెళ్లలో నిర్వహించే కాంగ్రెస్ ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వసంతం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతం అవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి, దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. దళితులను మూడోసారి మోసం చేసేందుకు దళితబంధు పేరుతో కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇచ్చిన పేదల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. చేవెళ్ల ఎమ్మెల్యే అభివృద్ధిని మరిచారని అన్నారు. చేవెళ్ల ప్రాణహిత, కళ్యాణ మండపం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏమైందని ప్రశ్నించారు. ఈ ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నట్టు తెలిపారు.

సమస్యలు పరిష్కరించకుంటే త్వరలో వైద్య గర్జన

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రభుత్వ డాక్టర్‌ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వైద్యుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ పల్లం ప్రవీణ్ కుమార్, డాక్టర్ బొంగు రమేష్ లు డిమాండ్ చేశారు. కోఠి ఉస్మానియా మెడికల్ కళాశాల ఆవరణలోని అల్యూమిని ఆడిటోరియంలో శుక్రవారం డిఎం ఈ. టీవీ వీపి. డీపీహెచ్, ఈఎస్ఐ వైద్యుల పెండింగ్ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ...వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో వైద్య విధాన పరిషత్‌లో పనిచేసే వైద్యులను, సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేసి వారికి ట్రెజరీ ద్వారా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. వైద్య విధాన పరిషత్ లో పనిచేసే ఉద్యోగులకు హెల్త్ కార్డులు లేకపోవడం దారుణమన్నారు. మెడికల్ కళాశాలలో పనిచేసే వైద్యులకు 2016 పి.ఆర్సి ఏరియల్స్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆరు నెలలుగా పీఆర్సి ఏరియల్ చెల్లించకుండా ఫైల్ పెండింగ్‌లో పెట్టడం సబబు కాదని అన్నారు. రూరల్ మెడికల్ కళాశాలల్లో పనిచేస్తున్న బోధన వైద్యులకు రూరల్ అలవెన్సులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ప్రభుత్వ వైద్యుల సంఘాన్ని చర్చలకు పిలిచి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని అన్నారు. డి.హెచ్ పరిధిలో టైం బౌండ్ ప్రమోషన్లను వెంటనే కల్పించాలని సీనియారిటీ ప్రాతిపదికన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను 33 జిల్లాలకు తీసుకోవాలని, ఎడిషనల్ డి.ఎం.హెచ్.ఓ పోస్టులను డి.ఎం.హెచ్.ఓ లుగా మార్చుతూ విడుదల చేసిన జీవోని వెంటనే వెనక్కు తీసుకోవాలని, వారి స్థానంలో సీనియారిటీ ప్రాతిపదికన నింపాలని డిమాండ్ చేశారు. ఎస్. పి. ఎం పూర్తి చేసిన వారికి ఆ పోస్టులు లేటరల్ ఎంట్రీ ద్వారా ఇవ్వడానికి వీలు లేదని వారిని జిల్లాలలో ఉన్న డీ.ఎస్.ఓ (ఐ.డి.యస్.పి) లుగా నియమించాలని డిమాండ్ చేశారు.

2016 పీఆర్సి వేతన బకాయిలు 2023 వరకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రూరల్ మెడికల్ కళాశాలల్లో బోధన వైద్యులకు రూరల్ అలవెన్స్, మెడికల్ కళాశాలలో తగిన వసతులు కల్పించాలన్నారు వైద్య విధాన పరిషత్ వైద్యులు కు వైద్య సిబ్బందికి 010 ద్వారా ట్రెజరీ వేతనాలు ఇవ్వాలని కోరారు. నూతన డీసీ హెచ్‌ఎస్ పోస్టులు 33 జిల్లాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిధిలోని వైద్యులకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి డిసిగ్నేటెడ్ డిప్యూటీ సివిల్ సర్జన్, 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి డిసిగ్నేటెడ్ సివిల్ సర్జన్లుగా హోదా కల్పించి అన్ని జిల్లాలకు సీనియారిటీ ప్రాతిపదికన రెగ్యులర్ డిఎంహెచ్‌ఓల నియామకం చేయాలని కోరారు.కొత్త గా నియామకం చేసిన ఐదు డి.ఎం.హెచ్.ఓ పోస్టులను జోనల్ పరిధిలో కాకుండా జిల్లా కలెక్టర్ పరిధిలో ఉంచాలని అన్నారు. వాటిని సీనియార్టీ ప్రకారం భర్తీ చేయాలి అన్నారు. ఆరోగ్య మహిళ చేస్తున్న మహిళా వైద్యులకు ప్రత్యేక గౌరవ పారితోషకం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు వైద్యులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని కోరారు పల్లె దవాఖానాలలో ఉన్న వైద్యుల కనీస వేతనాన్ని 60 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే వైద్య ఆరోగ్యశాఖలోని అన్ని సంఘాలు కలిసి త్వరలో వైద్య గర్జన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రతినిధులు డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ బొంగు రమేష్, డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, డాక్టర్ నరహరి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , డాక్టర్ అజ్మీరా రంగ, డాక్టర్ ఉమా కాంత్ , డాక్టర్ రాజు, డాక్టర్ వినోద్ , డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శేఖర్, డాక్టర్ భూపేందర్ , డాక్టర్ రవి , డాక్టర్ రమేష్, డాక్టర్ అబ్బయ్య , డాక్టర్ వసంత్ తదితరులు ఉన్నారు.

రవీంద్రుని కవిత్వం అజరామరం

- తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ పల్లం ప్రవీణ్ కుమార్, డాక్టర్ బొంగు రమేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ మట్టికి అమోఘమైన శక్తి ఉందని, ఈ మట్టి నుంచి ఎందరెందరో జీవకవిత్వాన్ని రాసిన జీవకవులు ఉద్భవించారని పలువురు వక్తలు పేర్కొన్నారు.రవీంద్రభారతి సమావేశ మందిరంలో శుక్రవారం విశ్వకవి రవీంద్రనాథ ఠాగూర్ విరచిత గీతాంజలి కావ్యాన్ని"రఘువర్మ", డా.టి.లక్ష్మీనా రాయణ అనువదించిన స్వేచ్ఛానువాద గ్రంథాన్ని బీ.సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజంలో లక్షలాది కవులు రావా లని, సాహిత్య అకాడమీ అందుకు పనిచే యాలని, కవులు సామాజిక చైతన్యానికి అవసరమైన ఆలోచనలు అందిస్తారని చెప్పారు. రఘు వర్మ విశ్వకవి రవీంద్రుని గీతాంజలిని తెలుగులో అనువదించడం తెలుగు సాహిత్యంలో చాలా గొప్ప విషయమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. విశిష్టఅతిథిగా హాజరైన తెలంగాణ గ్రంథాలయ పరిషద్ చైర్మన్ డా. అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ అనువాదాల ప్రాశస్త్యం గురించి చెప్పారు. డా.నామోజు బాలాచారి సభానిర్వహణ బాధ్యతను నిర్వర్తించారు. తెలంగాణ బుక్ అకాడమీ కి చెందిన కోయా చంద్రమోహన్, డా. నారా కిశోర్, రఘువర్మ మిత్రులు తదితరులు పాల్గన్నారు.

ఆగపల్లిలో అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి

- రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలి
- ఆగపల్లి గ్రామ వార్డు సభ్యులు తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మంచాల

మండల కేంద్రంలోని ఆగపల్లి గ్రామంలో ఐదెకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని అగపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్187, 191/పీ, 192/పీ,193/పీ, ల్లో సుమారు 330 ఎకరాల్లో హెచ్ఎండీఏ పేరుతో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా ఐదెకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని తెలిపారు.రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దూసరి శ్రీనివాస్ గౌడ్, యా. యాదమ్మ, ఓ. పద్మ, ఎండీ. ఉస్మాన్, బి.రాధ, మాజీ ఎంపీటీసీ పూజారి భిక్షపతి, గ్రామస్తులు దూసరి లక్ష్మన్, పూజారి శ్రీరాములు, ఏర్రేశ్, దేవేందర్, శ్రీనివాస్‌చారి తదితరులున్నారు.

నేడు చేవెళ్లలో ప్రజాగర్జన బహిరంగ సభకు తరలాలి

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు సభావాత్ కృష్ణానాయక్



నవతెలంగాణ-కందుకూర్

ఈనెల 26న రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సభావాత్ కృష్ణానాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో చేవెళ్ల బహిరంగ సభ విజయవంతం కోసం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోనికి రావడానికి కార్యకర్తలు సమి ష్టి కృషి చేయాలన్నారు. బహిరంగ సభకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే విచ్చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జడ్పీ ఫ్లోర్ మాజీ లీడర్ ఏనుగు జంగారెడ్డి సమ క్షంలో శుక్రవారం చిప్పలపల్లి గ్రామనికి చెందిన ఇతర పార్టీల నాయకులు 20 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు.

స్వచ్ఛమైన నీరు తాగి ఆరోగ్యంగా ఉండాలి

- సర్పంచ్ అనిత
- తిమ్మారెడ్డిగూడలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభం



నవతెలంగాణ-షాబాద్

స్వచ్ఛమైన నీరుతాగి ఆరోగ్యంగా ఉండాలని లక్ష్మారావుగూడ సర్పంచ్ అనిత అన్నారు. బాలవికాస్ వారి సహకారంతో శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మారావుగూడ గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుద్ధి చేసిన తాగునీటిని తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీటి అందించిన బాలవికాస్ స్వచ్ఛంద సంస్థకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ ప్లాంట్ ఆర్గనైజర్ ప్రతాప్‌రెడ్డి, కోఆర్డీనేటర్ వినోద్‌కుమార్, ఉపసర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్తులు శ్రీరంగపురం శ్రీశైలం, నరేందర్‌రెడ్డి, శేఖర్, కుమార్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంకాలజీ నర్సులకు ప్రత్యేక నైపుణ్యత



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆంకాలజీ నర్సులకు ప్రత్యేక నైపుణ్యత అవసరమని బసవతారకం ఆస్పత్రి చైర్మెన్ నందమూరి బాలకష్ణ అన్నారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్, ఆంకాలజీ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా రెండు రోజుల పాటూ అడ్వాన్స్ ఆంకాలజీ నర్సింగ్ సింపోజియం ను నిర్వహించారు. బంజారా హిల్స్‌లోని రోడ్ నెం 10లో గల కొమరం భీం ఆదివాసి భవన్‌లో జరుగుతున్న రెండు రోజుల సింపోజియంలో భాగంగా శుక్రవారం ఉదయం జరిగిన ప్రత్యేక కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన నందమూరి బాలకష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వానికి మారు పేరుగా నిలిచే నర్సింగ్ వృత్తిని ఎంచుకొన్న వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ప్రొఫెషన్‌లో ఉన్నట్లే నర్సింగ్‌లో కూడా ప్రతి రోజూ సరికొత్త పద్ధతులు, ఆధునిక సాంకేతక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తోందని ఇలా అందుబా టులోనికి వస్తున్న నూతన అంశాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉంటుందని చెప్పారు. ఎంతో భాదలో ఉండే రోగులకు అత్యంత దగ్గరగా ఉంటూ సేవలు అందించే భాగ్యం నర్సులకు దొరుకుతుం దన్నారు.క్యాన్సర్ రోగులు ముఖ్యంగా జీవిత చివరి దశలో ఉన్న వారికి సేవలు అందిం చడానికి ఎంతో సహనం, ప్రేమ చూపించ గలగాలని చెప్పారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారు స్థాపిం చిన నాటి నుంచే నైపుణ్యం కలిగిన నర్సింగ్ సిబ్బంది తయారు చేసుకోవాల్సిన అవసరం గుర్తించిందని, తదనుగుణంగానే నర్సింగ్ కాలేజి, నర్సింగ్ స్కూలు ఏర్పాటు చేశామని చెప్పారు. తద్వారా అత్యంత తక్కువ ధరలలోనే అంతర్జాతీయ స్థాయిలో క్యాన్సర్ రోగులకు సేవలు అందిం చడానికి వీలు కలిగిందని తెలిపారు.

రెండు రోజుల పాటూ నిర్వహిస్తున్న ఈ సదస్సులో ఆంకాలజీ నర్సింగ్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించడమే కాకుండా అందుబాటులోనికి వస్తున్న ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నారు. తెలంగాణలోని పలు వైద్య శాలలు, వైద్య కళాశాలలు, నర్సింగ్ కాలేజీలు, నర్సింగ్ స్కూల్స్ నుండి వచ్చిన వందలాది నర్సింగ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ సీఈఓ డా. ఆర్ వి ప్రభాకర రావు, మెడికల్ డైరెక్టర్ డా. టియస్ రావు, అసోసియేట్ డైరెక్టర్ డా. కల్పనా రఘునాథ్, అకడమిక్స్, యాడ్ లైఫ్ నాగమణి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.